


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 19, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


## రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



16లో

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య, పంచాయతీరాజ్ మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసా యంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నేలను బట్టి నీటి వనరుల లభ్యత ప్రకారం వివిధ రకాల పంటలు ప్రతి సంవత్సరం రైతులు సాగు చేస్తారు. ఆయకట్టు గ్రామాలలో ఎక్కువ శాతం మంది వరి సాగు చేస్తారు. ఆయకట్టు లేని గ్రామాల్లో కంది, పెసర, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తుంటారు. వ్యవసాయ శాఖ అధికారులు వానా కాలం, యాసంగి సీజన్ల ప్రారంభానికి ముందే పంటల సాగు అంచనాలను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేస్తారు. అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయగా కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచు తారు. విత్తనాలు, ఎరువుల కొరత ఏర్పడితే ఇబ్బందులు పడకుండా వెంటనే తెప్పించి రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందజేస్తారు.

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త



## పంటల నమోదుకు ప్రణాళిక

వాలంటీర్ల నియామకానికి కసరత్తు

వాలంటీర్ల శిక్షణ అనంతరం పంటల నమోదు

యువతకు కలగనున్న ఉపాధి

2లో

## ప్రారంభమైన రంజాన్ మాసం

### నెలరోజుల ఉపవాస దీక్షలు

ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.

ప్రభాతవార్త ప్రతినిధి,
జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



2లో

### జడ్పీటీసీ ఎన్నికల ముందు

## బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ

మంగపేట పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక. . కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన మంత్రి సీతక్క.



మంగపేట ఫిబ్రవరి18, ప్రభాతవార్త. మంగపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కి వెన్నుముకలా ఉన్న వ్యక్తి బుధవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపేట మండల పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సీతక్క పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.

2లో

# పంటల నమోదుకు ప్రణాళిక

### వాలంటీర్ల నియామకానికి కసరత్తు
### వాలంటీర్ల శిక్షణ అనంతరం పంటల నమోదు
### యువతకు కలగనున్న ఉపాధి

**మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త: ) :** గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. నేలను బట్టి నీటి వనరుల లభ్యత ప్రకారం వివిధ రకాల పంటలు ప్రతి సంవత్సరం రైతులు సాగు చేస్తారు. ఆయకట్టు గ్రామాలలో ఎక్కువ శాతం మంది వరి సాగు చేస్తారు. ఆయకట్టు లేని గ్రామాల్లో కంది, పెసర, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తుంటారు. వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం, యాసంగి సీజన్ల ప్రారంభానికి ముందే పంటల సాగు అంచనాలను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేస్తారు. అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేయగా కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతారు. విత్తనాలు, ఎరువుల కొరత ఏర్పడితే ఇబ్బందులు పడకుండా వెంటనే తెప్పించి రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందజేస్తారు. దీంతో అదునులో రైతులు పంటలు సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాఖ పంటల సాగుకు సంబంధించి నమోదు ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. వ్యవసాయ శాఖ అధికారులు వివిధ పనులతో బిజీగా ఉండటంతో పంటల నమోదు ముందుకు సాగడం లేదు. సీజన్ ప్రారంభం కాగానే వ్యవసాయ శాఖ అధికారులు బిజీ అవుతున్నారు. ఎరువులు, విత్తనాల పంపిణీ ఆ తర్వాత రైతులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ ధాన్యం కొనుగోలు, రైతు భరోసా, రైతు బీమా తదితర పథకాల అమలులో నిమగ్నమవుతున్న వ్యవసాయ శాఖ అధికారులకు పంటల నమోదు ఇబ్బందిగా మారుతుంది. పలు సందర్భాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పంటల నమోదు బాధ్యతల నుంచి తమను తప్పించాలని ఉన్నత అధికారులకు విన్నవించారు. పరిస్థితులను సమీక్షించిన ప్రభుత్వము, వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు పంటల సాకుకు సంబంధించి డిజిటల్ సర్వేకు వాలంటీర్లను నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులకు భారం తగ్గింది. వెసులుబాటు కలిగింది. ఒక్కొక్క గ్రామానికి ఒక వాలంటీర్ను నియమించేందుకు ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. స్థానికంగా వ్యవసాయ డిగ్రీ, డిప్లొమా, సైన్స్ గ్రాడ్యుయేట్, ఇతర




డిగ్రీలు ఉత్తీర్ణులైన వారిని విధుల్లోకి తీసుకునేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఒకవేళ వీరు అందుబాటులో లేకుంటే ఇంటర్, పదవ తరగతి పూర్తి చేసిన వారిని కూడా సర్వేకు వినియోగించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఎంతోమంది చదువుకున్న యువత ఖాళీగా ఉంటున్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న యువతీ యువకులకు వాలంటీర్లుగా నియమించవచ్చు. వారు పంటల సాగుకు సంబంధించి డిజిటల్ సర్వే చేస్తారు. వాలంటీర్లను నియమించి శిక్షణ ఇచ్చిన అనంతరం వచ్చే వానాకాలం నుండి పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఎంపిక చేసిన వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి మొబైల్ ఫోన్లో పంటల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలా నమోదు చేయాలి ఏ ఏ పంటలు నమోదు చేయాలి తదితర అంశాలన్నింటిపై శిక్షణలో వాలంటీర్లకు అవగాహన కల్పిస్తారు. వరి, పత్తి పంటలు విక్రయించాలంటే ముందుగా ఆన్లైన్లో నమోదు చేయాలి. ఈ నేపద్యంలో సమస్యలు ఏర్పడడంతో ఏఈవోలు చేయకపోవడంతో రైతులు విక్రయించేందుకు వెళ్లగా పంటలు ఆన్లైన్లో చూపకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పంటల నమోదుతో సమస్యలు ఉండవని రైతుల ఇబ్బందులు తొలుగుతాయని పంటల విక్రయానికి మార్గం సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ సిబ్బంది అంటున్నారు. ప్రతి మండలంలో ఒక మండల వ్యవసాయ శాఖ అధికారి ముగ్గురు నుంచి నలుగురు ఏఈవోలు ఉంటారు. సిబ్బంది తక్కువగా ఉండడంతో వివిధ వ్యవసాయ పనులకు సంబంధించి బిజీగా ఉంటున్న వారికి పంటల నమోదు ఇబ్బందిగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే వాలంటీర్లను నియమించి శిక్షణ ఇచ్చిన అనంతరం వచ్చే వానాకాలం నుండి పంటల డిజిటల్ సర్వే చేసి నమోదు చేయనున్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

# చిరు పొట్టలోనే రైతు కన్నీళ్లు..

### రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న అన్నదాత
### సాయం అందక అప్పుల ఊబిలో రైతులు
### బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు..
### చేతులెత్తేసిన అన్నదాతలు
### ప్రభుత్వ భరోసానే చివరి ఆశగా మారిన గ్రామీణ జీవితం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

మట్టి మీద చెమట చిందించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత నేడు ఆర్థిక ఇబ్బందులతో కన్నీరు మున్నీరవుతున్నాడు. చిరు పొట్ట దశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు అవసరమైన పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఆవేదనలో గడుపుతున్నారు. సకాలంలో సాయం అందకపోవడంతో పంటలు ఎండిపోతాయేమోననే భయంతో రైతు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం వరిపంటలు చిరు పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో ఎరువులు, పురుగుమందులు, నీటి నిర్వహణకు పెట్టుబడులు అత్యవసరం. కానీ రైతుల వద్ద నగదు లేకపోవడంతో పంట సంరక్షణ కష్టంగా మారింది. పెట్టుబడి లేక పొలాన్ని చూసుకుంటూ రైతులు నిస్సహాయంగా నిలబడి చూస్తున్న దృశ్యాలు గ్రామాల్లో కనిపిస్తున్నాయి.

#### బ్యాంకుల మెట్లపై ఆశ.. చేతుల్లో నిరాశ..

పంట రుణాల కోసం రైతులు బ్యాంకులను ఆశ్రయిస్తున్నప్పటికీ, పాత బకాయిలు, సాంకేతిక కారణాలు చూపిస్తూ కొత్త రుణాల మంజూరులో ఆలస్యం జరుగుతోంది. దీంతో రైతులు ప్రతిరోజూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ చివరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. నెలకు 3 నుంచి 5 శాతం వరకు వడ్డీ చెల్లించాల్సి రావడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుపోతున్నారు. అప్పులు తీర్చలేక ఆర్థికంగా కుంగిపోతున్నారు.

#### పెరిగిన పెట్టుబడులు,తగ్గిన ఆదాయం..

ఇటీవల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు గణనీయంగా పెరిగాయి. ఒక ఎకరాకు పెట్టుబడి గతంతో పోలిస్తే రెండింతలు పెరిగింది. కానీ పంటలకు సరైన ధర లభిస్తుందో లేదో అన్న అనిశ్చితి రైతులను మరింత కలవరపెడుతోంది. పంటను కాపాడుకునేందుకు పెట్టుబడులు పెట్టాలా.. లేక అప్పుల భారం తగ్గించాలా అన్న సందిగ్ధంలో రైతులు చిక్కుకున్నారు.

#### రైతు భరోసాపైనే అన్నదాత ఆశలు...

ప్రస్తుతం రైతుల ఆశలన్నీ ప్రభుత్వ రైతు భరోసా పథకం పైనే నిలిచాయి. రైతు భరోసా నిధులు సకాలంలో అందితే పంటలకు అవసరమైన పెట్టుబడులు సమకూర్చుకోవచ్చని రైతులు భావిస్తున్నారు. పంటను కాపాడుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాం. రైతు భరోసా డబ్బులు వస్తే కొంత ఊరట లభిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

#### పంటను కాదు, బాధను కోస్తున్న అన్నదాత..

చిరు పొట్టలో ఉన్న పంటను చూసుకుంటూ రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ సాయం అందకపోవడంతో ఆ ఆశలు ఆవేదనగా మారుతున్నాయి. పంట పండితే కుటుంబం బాగుంటుందనే ఆశతో జీవిస్తున్న రైతు, నేడు అప్పుల భారంతో మానసికంగా కుంగిపోతున్నాడు.గ్రామాల్లో రైతు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులు, వ్యవసాయ పెట్టుబడులుకలిపి రైతు జీవితాన్ని భారంగా మార్చాయి.రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, బ్యాంకులు సులభంగా పంట రుణాలు అందించాలని రైతులు కోరుతున్నారు. లేదంటే పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా యాసంగి పంట కలం ప్రారంభమై ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న నేటికీ రైతు భరోసా నిధులు అందకుండా పోవడంతో నిత్యం కర్షకులు బ్యాంకుల చుట్టూ చెప్పు లు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కాగా ప్రస్తుత యాసంగి సీజన్ ప్రారంభమై ముచ్చటగా మూడు నెలలు గడిచిపోయి పంట చేనులన్నీ చిరుపొట్ట దశకు చేరుకొని సేద్యానికి కావలసిన పెట్టుబడులు లభించక పంటచేన్ల ఎదుగుదలకు కావలసిన ఎరువులను వేయలేని దుస్థితి నెలకొనడంతో పంటచేన్ల ఎదుగుదల పూర్తిగా నిలిచిపోయింది.



### జడ్పీటీసీ ఎన్నికల ముందు

# బీఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

### మంగపేట పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ ను కాంగ్రెస్ పార్టీ లోకి చేరిక. .. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన మంత్రి సీతక్క.

**మంగపేట ఫిబ్రవరి18, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. పార్టీ కి వెన్నుముకలా ఉన్న వ్యక్తి బుధవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగపేట మండల పిఏసీఎస్ చైర్మన్ తోట రమేష్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సీతక్క పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షతులు అయ్యి ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ములుగు జిల్లా (నియోజకవర్గం) వ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతుంది అని తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ కి అయన రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించిగా పార్టీ లో సమూచిత స్థానం కల్పిస్తాం అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, సింగల్ విండో డైరెక్టర్ గంగినేని శేషగిరి,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం

### నెలరోజుల ఉపవాస దీక్షలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.

#### రంజాన్ ప్రత్యేకత :

ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఇస్లాం మతానికి మూలాధారమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే అవతరించిందని విశ్వసి స్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ శరీరం, మనసు, ఆత్మను పవిత్రం చేసుకోవడం ప్రధాన లక్ష్యం. అరబ్బీ పదమైన ˝రమ్జ్కు ˝దహనం్ఠ అనే అర్థం ఉండగా, ఉపవాసాల ద్వారా పాపాలు దహించుకు పోతాయని మత పెద్దలు చెబుతారు.

#### షబ్-ఏ-ఖద్ర్ మహిమ :

రంజాన్ మాసంలో వచ్చే పవిత్ర రాత్రిని షబ్-ఏ-ఖద్ర్ లేదా లైలతుల్ ఖద్ర్గా పిలుస్తారు. వేరే నెలల పూజల కంటే శ్రేష్ఠమైన రాత్రిగా భావిస్తారు. రాత్రి ప్రత్యేక నమాజులు, ఖురాన్ పఠనం, దైవ స్మరణతో మసీదులు కిటకిటలా డనున్నాయి. భక్తులు రాత్రంతా ప్రార్థనలు చేస్తూ దైవ కృపను కోరుకుంటారు.

#### సహరి – ఇఫ్తార్ సంప్రదాయం :

సూర్యోదయానికి ముందు తీసుకునే ఆహారాన్ని సహరి అంటారు. ఇది ఉపవాసానికి శక్తినిస్తుంది. సూర్యాస్తమయం అనంతరం ఉపవాసం విరమించ ˝డాన్ని ఇఫ్తార్ అంటారు. ఖర్జూరం, నీటితో ఉపవాసం ముగించడం సంప్రదాయం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా ఐక్యత, సోదరభావం పెంపొందుతుంది.

#### తరావీ ప్రార్థనలు

రంజాన్ మాసంలో నిర్వహించే తరావీ నమాజులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రతి రాత్రి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్ పఠనం చేస్తారు. దీని ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని మతపెద్దలు పేర్కొంటు న్నారు.

#### జకాత్, ఫిత్రా – దానధర్మాల ప్రాముఖ్యత :

రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా చెల్లించడం ముస్లింలకు విధిగా ఉంటుంది. సంపాదనలో భాగాన్ని పేదలకు అందించడం ద్వారా సామాజిక సమానత్వం, పరస్పర సహకారం పెరుగుతుంది. పండుగ నమాజ్కు ముందు ఫిత్రా చెల్లించడం ఆనవాయితీ. దానధర్మాల ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయి. రంజాన్ మాసం మనిషిలో క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, భక్తి వంటి విలువలను పెంపొందిస్తుంది. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సహజీవన స్ఫూర్తిని బలపరుస్తూ ఈ పవిత్ర మాసం మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

## చివరి ఆయకట్టవరకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం




నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు ఇబ్బంది కలగకుండా చివరి ఆయకట్ట వరకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి వ్యవసాయ సాగు కోసం రైతన్నల విజ్ఞప్తి మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఇప్పటివరకు ఐదు దఫాలుగా ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగునీటిని విడుదల చేశామని దీంతో పంటలకు సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. యాసంగి పంట అన్నదాతలకు చేతికి అంది వచ్చేంతవరకు మరో మూడు విడతలు అన్నదాతల అవసరాల మేరకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ అన్నదాతలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటి విడుదలపై రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మారావుపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారావుపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నేడు కరీంనగర్‌లో నిర్వహించనున్న సీఎంఎస్ కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు సర్పంచ్ మట్రాజ్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు జీ.శ్రావిక, ఏఅక్షయ, టీ.రిత్విక్, ఏ.శివకేశవ, ఏ.గణేష్, ఎం.శ్రీరామ్‌లను బుదవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుద్యం మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొనకటి రాజు, బాల్‌తండా సర్పంచ్ బానోతు సునిత, గ్రామ పెద్దలు సత్యం, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్పు పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. ఇటీవల వరంగల్ ఓ సిటీలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలలో పాఠశాలకు చెందిన వర్షిత లావణ్య అరుణ్ ప్రసాదు ముగ్గురు విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 20 నుంచి 23 న నల్గొండలో జరుగుతాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్ఎం జయతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.

## నూతన చైర్మన్‌ను సన్మానించిన కస్తూరిబాయి మండలి సభ్యులు



నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పెండెం లక్ష్మి రామానంద్‌ని కస్తూరిబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంలో పెండెం లక్ష్మి రామానంద్‌ని కస్తూరిబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పూలమాలవేసి స్వీట్లు పంచి అభినందించారు. ఈ సందర్భంగా మహిళా మండల అధ్యక్షురాలు గుర్రపు అరుణ, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ ప్రథమ పౌరురాలుగా ఒక మహిళకు అవకాశం రావడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టణ అభివృద్ధిలో మహిళా అభివృద్ధిలో భాగస్వాములై ఉత్తమ మున్సిపల్ గా తీర్చిదిద్దాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, ప్రధాన కార్యదర్శి నల్ల భారతి, కోశాధికారి గుడిపూడి అరుణ, ఉపాధ్యక్షులు గన్నోజు జయప్రద, కొయ్యడి సరళ,సలహాదారులు నాంపల్లి విజయలక్ష్మి,సహాయ కార్యదర్శులు వేములపల్లి ఉమాదేవి,ఉగ్గిడి శ్యామల, నల్లా తేజమ్మ,బత్తిని శిరీష,గన్నోజు కవితలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వరంగల్ టిఎస్ఎస్పీ 4వ బెటాలియన్ మామునూర్ 1990 బ్యాచ్‌కి చెందిన గడ్డం ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. టీఎస్ఎస్పీ మామునూరు బెటాలియన్ వెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు దశరథం, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ప్రభాకర్ భార్య ఉమా వాళ్ళ కూతురు అమూల్యకు లక్ష 19500 రూపాయలను ఆర్థిక సాయం చేయడం అందించారు. ప్రభాకర్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని, ప్రభాకర్ మృతి తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో వీరారెడ్డి, మధు, వెల్పర్ గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, కోటేశ్వరరావు, శ్రీను, తదితరులున్నారు.

## భోజేరువు గుట్టపై భక్తుల పూజలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండలంలోని భోజేరువు గ్రామంలో గుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామివారికి భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. గతంలో ఇదే గుట్టపై గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించేవారు. కాగా 40 సంవత్సరాలుగా పూజలు నిలిచిపోయిన నేపథ్యంలో, గ్రామ ప్రజలు ముందుకు వచ్చి భక్తి శ్రద్ధలతో మళ్లీ పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మంచి జరగాలని, ప్రజలందరినీ స్వామివారు కాపాడాలని వేడుకున్నారు స్వామివారికి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తి భావనతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల వెంకన్న, సారీ గొల్ల రమేష్, గ్రామ సర్పంచ్ కుసుమ సతీష్ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యుల రమేష్ యాదవ్, దస్రు నాయక్, సాంబరాజు, దస్రు రమేష్, బిక్షపతి, , ఉప సర్పంచ్ ఎల్లయ్య, బాలు, రమేష్, రాజు బద్రు ఐలయ్య బిక్షపతి యాదగిరి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## జాతీయ రహదారిపై ప్రమాదం




నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో ఓ వ్యక్తిని అతివేగంగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఆరవయ్యపల్లి గ్రామ శివారు జాతీయ రహదారిపై బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన బసవరాజుల కుమారస్వామి. (60) గ్రామానికి సమీపంలో ఉన్న జాతీయ రహదారి 365 ను అటువైపుగా దాటుతున్న క్రమంలో అతివేగంగా అజాగ్రత్తగా ములుగు జిల్లా అడవి మల్లంపల్లి నుండి నర్సంపేట పట్టణం వైపు వస్తున్న టిఎస్03.యుబి0468 అను నెంబర్ గల లారీ ఢీ కొట్టడంతో కుమార స్వామికి తలపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేసేందుకు విచారణ చేపట్టినట్లు తెలిసింది. కుమారస్వామి మృతితో శనిగరం, అరవయ్యాపల్లి, గ్రామాల లో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ తరచూ జాతీయ రహదారిపై భారీ వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగా నడుస్తున్నాయని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మేడపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం నల్లబెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జిన్నారపు బుచ్చన్న ఆంగ్ల ఉపాధ్యాయులు సునీల్ బృందం చే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు కొనసాగుతుందని ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం, నందిగామ,రంగాపురం,ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సైతం నిర్వహించడం జరుగుతుందని ఈ పరిశీలన మేడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మరో టీం మిగతా పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని పరిశీలకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా పాల్గొని ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో 2025-26 విద్యా సంవత్సరానికి అతిధి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగంలో ఖాళీగా ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తు చేసేందుకు పీజీలో ఓసి, బీసీలకు 55 , ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని పి హెచ్ డి/ నెట్/ సెట్/ స్లెట్ వంటి అదనపు అర్హతలు ఉండి, బోధనానుభవం కలవారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు తమ బయోడేటా ధ్రువపత్రాలతో కళాశాలలో 20-02-2026 సాయంత్రం 4:00 వరకు సమర్పించాలని తెలిపారు.




## మహాదేవ్‌పూర్‌లో గుడుంబా పట్టివేత

**ఒకరిపై కేసు నమోదు**

మహాదేవ్‌పూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారా (గుడుంబా)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కవ్వాలా వెంకన్న అనే వ్యక్తి వద్ద అక్రమంగా గుడుంబా ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో అతని వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను గుర్తించి స్వాధీనపరచుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే. పవన్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## పీఆర్సీనీ వెంటనే అమలు చేయాలి

**ఎస్ టీయు అధ్యక్షులు ప్రవీణ్**

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త




రాష్ట్రోపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం స్థానిక సంఘమిత్ర డిగ్రీ కాలేజీ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘం నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ హాజరు కావడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ..ఉపాధ్యాయ , విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో ఎస్ టీయు ముందుంటుందని తెలిపారు. వెంటనే పీఆర్సీని అమలు చేయాలని,గడిచిన ఏడాది కుల గణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని,డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మె కాలానికి జీతం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర అదనపు కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం లిమిట్ లెస్ హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని, రిటైరైన ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలని, పీ ఆర్సీ వెంటనే అమలుచేయాలని ఇప్పటికే ఒక పీఆర్సీ కాలం కాలగర్భంలో కలిసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గణేష్ ,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు, రాజమోళి, సదయ్య, జలీల్, శ్యామ్, రమేష్, హెబ్రీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

రేగొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



మండలం లోని పోచంపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ముద్దమల్ల రవి కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం మండలం లోని ఉప సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ రవిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముద్దమల్ల రవి కుమార్తె అఖిల 23 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెల్దండి నరేష్, ఫోరం సభ్యులు పరామర్శించి 12 వేల రూపాయలను అందజేశారు. పెండల శంకర్, ఆకుతోట తిరుపతి, చుక్క జనార్ధన్, పేరాల శివ, మోటం రాజశేఖర్, బూర్గుల వెంకటేష్, శ్రీధర్, రమేష్, అశోక్, రాజేష్, బోట్ల కార్తీక్, రవీందర్, గుర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొటంచ ఉత్సవాలకు అని ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్టాపన**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు**

రేగొండ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మండలంలోని కొడవటంచ లక్షీ ్మనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమం తో పాటు, ఈ నెల 26 నుండి మార్చి 5 తేదీ వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని భూపాపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మండలంలోని కొడవటంచ శ్రీ లక్షీ ్మనరసింహస్వామి పున ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ లు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు. తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. అధికారులు అంకితభావంతో పనిచేయాలిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ప్రతిష్ట బందోబస్తు నిర్వహిస్తాంజిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్షి ్మ, ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## థైరాయిడ్ మాత్రలు మింగి తిరుమల మృతి

టేకుమట్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



టేకుమట్ల మండలంలోని దు బ్యాల గ్రామానికి చెందిన ఆరు మూల తిరుమల(38) థైరాయిడ్ మాత్రలు మింగి మృతి చెందారు. వివరాల్లోకి వెళితే స్థానికులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆరు మూల తిరుమల ఆమె పుట్టుకతో శారీరక వికలాంగురాలు. ఈ మధ్యకాలంలో థైరాయిడ్ వ్యాధి రావడం వల్ల బాగా బరువెక్కి ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండేది. బాధ భరించలేక ఫిబ్రవరి 17 న మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో థైరాయిడ్ మాత్రలు 10 నుండి 15 వరకు మింగినది. తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించగా. మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కు తరలించారు. కాగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సహోదరుడు ఆరు మూల శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.

## బయ్యారంలో ఇందిరమ్మ చీరల రెండవ విడత పంపిణీ..

కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీలో మహిళా సంఘాల సభ్యులకు రెండవ విడత ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాబు గౌడ్, వార్డు సభ్యులు పసుల సురేందర్, సాగే మహేష్, సి.ఏ స్వప్న తదితరులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని నాయకులు సూచించారు.



## పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి వైభవంగా భూమి పూజ

**దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం..**

**పాల్గొన్న సర్పంచ్ మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ సుధీర్ కుమార్**

మహాదేవపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఆచారాలకు నిలయమైన పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు గంధసిరి వరలక్షి ్మ రామన్న దంపతులు ముందుకు వచ్చి, శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళేశ్వర గ్రామస్తుల ఆచారం ప్రకారం..గ్రామంలో ఎలాంటి వివాహ కార్యక్రమాలు జరిగినా, శుభకార్యానికి ముందుగా పెళ్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి సంప్రదాయమని తెలిపారు. నూతన వధూవరులు అమ్మవారి ఆశీస్సులు పొందిన తర్వాతే వివాహ క్రతువులను ప్రారంభించడం అనవాయితీగా వస్తోందని తెలిపారు. కాగా గత కొంతకాలంగా అమ్మవారి విగ్రహాలకు సరైన ఆలయ నిర్మాణం లేక, భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. భక్తుల ఇబ్బందులను గమనించిన గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తన సొంత చొరవతో, దాతల సహకారాన్ని కూడగట్టి ఈ ఆలయ నిర్మాణ బాధ్యతను చేపట్టారు. సరైన వసతులు లేని చోట ఇప్పుడు ఒక సుందరమైన ఆలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ దేవత ఆలయాన్ని పునర్నిర్మించడం సంతోషదాయకమని, దీనివల్ల భక్తులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వందశాతం పురోగతే లక్ష్యం: కలెక్టర్ రిజ్వాన్‌బాషా

- క్రెడిట్‌ప్లాన్ మీద ప్రత్యేకదృష్టి సారించాలి
- వేగవంతంగా లోన్ రికవరీ చేయాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

పేద మహిళల అభ్యున్నతికోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నదని జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శ్రీ నిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ పనితీరు, ఆర్థిక ప్రణాళికలు, బ్యాంకు లింకేజీ రుణాలపై బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రెడిట్‌ప్లాన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, వేగవంతంగా లోన్ రికవరీ చేయాలని అధికారులను సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నెలరోజులు ఉన్నందున ఏపీఎం, సీసీలకు ఉన్న లక్ష్యాలని చేరుకోవాలన్నారు. స్త్రీ నిధి రుణాల టార్గెట్ వంద శాతం ప్రగతి సాధించాలని,





రికవరీచేసే విషయంలో ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం కు సంబంధించిన ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలన్నారు. అలాగే బ్యాంకు లింకేజీకి సంబంధించి ప్రతీ మండలం యాక్షన్ ప్లాన్ పెట్టుకొని 15రోజుల్లో టార్గెట్ చేరుకోవాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు ఎస్‌హెచ్‌జీ సభ్యులకు మంజూరుచేసే విషయంలో ఎల్‌డీఎం, ఏపీడీలు సంయుక్తంగా సంబంధిత బ్యాంకులను సందర్శించి మండలాలవారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారంగా రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీ ఓ వసంత, ఏపిడి నూరిద్దీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ఓబీ సభ్యులు, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ ప్రమీల, అసిస్టెంట్ మేనేజర్లు, అన్నిమండలాల ఏపీఎంలు, సీసీలు, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫర అందించడమే లక్ష్యం

- ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి

జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

రాబోయే వేసవికాలంలో వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో జనగామ టౌన్ -1 పరిధిలో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం నిర్వహించినట్లు ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈసందర్భంగా జనగామ టౌన్ 1 పరిధిలో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వినియోగదారుల అవసరాలను ముందుగా అంచనావేసి లోడ్



సామర్థ్యాన్ని పెంచుతూ 100కేవీఏ డీటీఆర్ స్థానంలో ఆధునిక సామర్థ్యంతో 160కేవీఏ డీటీఆర్‌ను, అదనంగా 1/ 160 కేవీఏ డీటీఆర్, 2/100కేవీఏ డీటీఆర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీసేవ రోడ్డులో ఎస్ఎస్-5, పోలీస్‌స్టేషన్‌దగ్గర ఎస్ఎస్ -7, వెజిటేబుల్ మార్కెట్ ఎస్ఎస్-1, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ఎస్ఎస్-28 ఈ అప్‌గ్రేడేషన్ వల్ల వేసవిలో లోడ్ సమస్యలు, తక్కువ ఓల్టేజ్ సమస్యలు తగ్గి వినియోగదారులకు మెరుగైన భద్రమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందనుం దని, ప్రజల సౌకర్యం, సంతృప్తే ప్రధాన లక్ష్యంగా విద్యుత్‌శాఖ నిరంతరం సేవలందిస్తూ ముందుకు సాగుతుందని తెలియచేశారు. కార్యక్రమంలో ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయ ణరెడ్డితోపాటు ఏడీఈ వేణుగోపాల్, టౌన్-1 ఏఈ సౌమ్య, సబ్ ఇంజనీర్ మనోహర్, లైన్‌మెన్ కర్ణాకర్, జేఎల్ఎం సంపత్, కట్టర్ శ్రీను, వార్డు కౌన్సిలర్ సెవెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుప్రమాదాలు.. మాదకద్రవ్యాల నివారణపై సమీక్షా

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డుభద్రత, మాదక ద్రవ్యాల వినియోగ నివారణ మీద తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, ఎసిపిలతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ఒకశాఖకు చెందినది కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చ న్నారు. ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసరమైనచోట బారికేడ్ల ఏర్పాటుతోపాటు స్ట్రీట్ లైట్లు వెలిగే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. గుంతలుపడ్డ రోడ్లను సత్వరమే మరమ్మతులు చేపట్టే అంశాలకు ప్రాధాన్యతను ఇవ్వాలని, అలాగే సూచిక బోర్డులులేని ప్రదేశాల్లో



ప్రయాణికులకు కనిపించే విధంగా పెద్దసైజ్‌లో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుటకు ఆస్కారం వుంటుందని, రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

**-డ్రగ్స్ నివారణ మీద కలెక్టర్ రివ్యూ..:**

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సర్పంచ్‌లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో డ్రగ్స్‌పైన పోలీస్ అధికారులు ఒక సెషన్‌ని తీసుకొని గ్రామాల్లో మాదక ద్రవ్యాల రవాణా, వాడకాలను నిరోధించడంపైన అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ బుధవారం అన్ని మండలాల్లో జరుగుతున్న ఉజ్వల కార్యక్రమంలో కూడా పోలీస్ అధికారులు డ్రగ్స్‌పైన అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, డ్రగ్స్‌వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని, ప్రజలను ప్రధాన భాగస్వాము లను చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ అనర్ధాలపై విద్యా ర్థిదశలో అవగాహన కల్పించాలని, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన వారికి, వినియోగించిన వారికి పడే శిక్షలపైన పోలీస్, సంబంధిత శాఖలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గంజాయి సరఫరాను నియంత్రించేందుకు ఎక్సైజ్, పోలీస్ శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల, రవాణాశాఖ, పోలీసు, నేషనల్ హైవే, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

మండలంలోని ఆలింపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా డిఈవోగా పాకాల విగ్నేష్, ఎంఈవోగా బంటు అభిరామ్, ఎంఎవోగా పోలబోయిన రక్షిత, జీసిడివోగా పాకాల చైత్రిక, ప్రధానోపాధ్యాయులుగా ఎండి.వసిఫ్ అక్రమ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకతార ఉపాధ్యాయులు బి.ఉమారాణి, ఆర్.మంగా, ఎన్.కోటీశ్వరి, తిగుల్ల బాలకిషన్, తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పెండింగ్ డీఏలను మంజూరి చేయాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పుల సతీష్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో టిపియుఎస్ 2026 క్యాలెండర్, డైరిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు. ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహాయింపు చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు పరిచి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను అన్ని ఆసుపత్రుల్లో శరతులు లేకుండా అమలు చేయాలన్నారు. 2010కి ముందు నియామకం కాబడిన ఉపాధ్యాయులందరికి టెట్ పరీక్ష మినహాయింపు చేయాలన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్లుగా నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, జ్యోతిలక్ష్మి, మండల శాఖ అధ్యక్షుడు చిదురాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మొండ్రాతి సతీష్, ట్రెజరర్ అమంచ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చలపర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని చలపర్తి గ్రామంలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి పృథ్వీరాజ్ వంద మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. పది మందికి రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవిలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరు ఎండ దెబ్బ తగలకుండా తెల్లటి వస్తువులు వాడాలన్నారు. చల్లటి నీరు త్రాగవద్దన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో సాంబయ్య, ఏఎన్ఎం సరిత, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్త ఉల్లేరావు జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

తరిగొప్పుల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



దురదృష్టవశాత్తు ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్త ఇరుమల్ల బాపురాజు కుటుం బాన్ని గ్రామపార్టీ నాయకులు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరంతరం పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తను కోల్పోవడం తీరనిలోటని, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, ఆపదలో ఉన్న కార్యకర్తలను కాపాడుకోవడంలో పార్టీ ఎప్పుడు ముందుంటుందని పార్టీ వర్గాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనంతారం సుధాకర్, మాజీ ఎంపిటిసి భూక్య జుమ్లాల్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కంభం సంపత్, మండల యువపార్టీ ఉపాధ్యక్షుడు మద్రి కుమార్, మండలనాయకుడు పొగాకుల రవి, నక్కల యాదగిరి, పొగాకుల రవిగౌడ్, మంచినీళ్ల కృష్ణ, చల్ల రాకేష్, ఎగుర్ల సతీష్, గుంటి కుమార్, ముక్కెర ఎల్లయ్య, జాటోత్ రాజు, మద్రి సంపత్, సుంకరి హరీష్, ఆసరి రాజు, రాజయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన గిరిజన విద్యార్థులు

## జేఈఈలో 53.57 శాతం ఉత్తీర్ణత

## స్టేమ్ 60తో పూర్వ వరంగల్ జిల్లా అగ్రస్థానంలోకి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో బాల సముద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్‌లో ప్రారంభించిన స్టేమ్ 60 కోచింగ్ కార్యక్రమం మొదటి ఏడాదిలోనే అద్భుత ఫలితాలు సాధించింది. జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల కోసం ఈ విద్యా సంవత్సరం ఆగస్టు నుంచి ప్రత్యేక శిక్షణ అందించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఎస్టీ బాలబాలికలను ఎంపిక పరీక్ష ద్వారా చేర్చుకుని, వేర్వేరు వసతి గృహాలు, భోజన సదుపాయం కల్పించారు. ప్రతి విషయానికి సీనియర్, జూనియర్ ఫ్యాకల్టీని నియమించి కఠినమైన శిక్షణ అందించారు.

### జేఈఈ అడ్వాన్స్‌కు 15 మంది అర్హత..

స్టేమ్ 60లో కోచింగ్ పొందిన 28 మంది ఎంపీసీ విద్యార్థుల్లో 15 మంది జేఈఈ అడ్వాన్స్‌కి అర్హత సాధించగా, వారిలో 5 మంది నిట్ లో అడ్మిషన్ పొందే స్థాయి మార్కులు సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 53.57 శాతం గా నమోదై, పూర్వ వరంగల్ జిల్లాలోని ఇతర ప్రైవేట్ కోచింగ్ సంస్థలను మించి అగ్రగామిగా నిలిచింది.

### పూర్తిస్థాయి రెసిడెన్షియల్ కోచింగ్..

స్టేమ్60 తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ విభాగం చేపట్టిన నూతన చొరవ. గురుకుల సంస్థలు, ఏహెచ్‌ఎస్, ఏజెసి లతో సమన్వయం చేస్తూ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా విద్యార్థుల ఎంపిక, డెమో తరగతుల ద్వారా అధ్యాపకుల నియామకం జరిగింది. ఇది పూర్తిగా ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రామ్. ఐఐటి, ఎన్ఐటి, ఏఐఐఎంఎస్, ఎంబీబీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రవేశాలకు మార్గం సుగమం చేయడమే లక్ష్యం. గతంలో కూడా ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ అర్హత సాధించిన పేద విద్యార్థులకు ఫీజులు, ల్యాప్‌టాప్‌లు అందిస్తూ ప్రోత్సాహం ఇచ్చాయి. ఈ ఫలితాలు మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల బలోపేతానికి దారితీస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

### జేఈఈ అడ్వాన్స్ అర్హత సాధించిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం..

1. కె. సంజీవని, నార్నూర్, ఆదిలాబాద్ 92.37
2. బి. అభిలాష్ ,మహబూబాబాద్ 90.32
3. జి. నిఖిల్ , నర్సంపేట, వరంగల్ 85.17
4. బి. సైదులు, మరిపెడ, మహబూబాబాద్ 85.15
5. బి. శ్రీరామ్, దేవరుప్పుల, జనగాం 81.56
6. కె. నందిని, కొత్తగూడ, మహబూబాబాద్, 75.15
7. ఎన్. పూజిత,మరిపెడ, మహబూబాబాద్, 72.11
8. జి. రాజేష్, మరిపెడ, మహబూబాబాద్, 68.36
9. ఆర్. కిరణ్, దేవరకొండ,నల్గొండ 63.42
10. డి. భానుప్రియ,గూడూరు, మహబూబాబాద్ 61.71
11. బి. సంతోషిని, నల్లబెల్లి, వరంగల్ 61.60
12. ఎం. ప్రవీణ్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ 60.38
13. టి. వరుణ్ ,బయ్యారం, మహబూబాబాద్ 57.73
14. పి. పూజిత, బయ్యారం, మహబూబాబాద్ 54.63
15. బి. కృష్ణిక, నెక్కొండ, వరంగల్ 49.25

### రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఎంపిక.

పూర్వ వరంగల్ పరిధిలోని 6 జిల్లాలతో పాటు ఏటూరునాగారం, ఇతర గిరిజన ప్రాంతాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. రాబోయే 2026 నుండి 27 వ విద్యా సంవత్సరానికి మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు అడ్వాన్స్‌డ్ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

# రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్ పల్లి టౌన్ , ప్రభాతవార్త:** పట్టణ ప్రజల సహకారంతో మెట్ పల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిద్దామని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా గెలుపొంది తొలిసారిగా మున్సిపల్ కార్యాలయానికి బుధవారం వచ్చిన సందర్భంగా కార్యాలయ అధికారులు, ఉద్యోగులు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలో శాలువాలతో సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణాన్ని మరింత సుందరీకరణ చేసుకోవడానికి కౌన్సిలర్లు, అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషితో సాధ్యమవుతుందన్నారు. అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలోనే మెట్ పల్లి మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకువద్దామని తెలిపారు. వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి కృషి చేస్తామన్నారు. తనను నమ్మి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని, అందుబాటులో ఉండి సేవ చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎంతో నమ్మకంగా అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యుల సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈ నాగేశ్వరరావు, కౌన్సిలర్ బత్తుల నరేష్, ఆర్వో మీర్జా అజ్మతుల్ల, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, మెప్మా టీఎంసీ సోమిడి శివకుమార్, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్" చేయించుకునేలా అవగాహన కల్పించాలి

### అని వ్యవసాయ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి .18** బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,54,347 మంది పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు ఉన్నారని, ఇప్పటివరకు 2 లక్షల 41 వేల 39 మంది రైతులు మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తక్కిన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకుగాను రైతులకు అవగాహన కల్పించాలని, మీసేవ లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర లాగిన్ చేసుకోవాలని చెప్పారు. దీనివలన కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల కింద రైతులు లబ్ది పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .రానున్న కాలంలో వ్యవసాయ రంగం మొత్తం డిజిటలైజేషన్ చేయనున్న దృష్ట్యా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించి అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




# ముద్ర యోజనను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా పరిశ్రమల అధికారి సిద్దార్థ రెడ్డి. గ్యారంటీ లేకుండా రూ.50 వేల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** స్వయం ఉపాధి, చిన్న తరహా వ్యాపారాల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంఎంవై పథకాన్ని యువత, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఏ. సిద్ధార్థ్ రెడ్డి సూచించారు. బుధవారం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈడీసీ ఆధ్వర్యంలో ముద్ర యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ఎలాంటి గ్యారెంటీ పత్రాలు లేకుండానే కనిష్ఠంగా రూ.50 వేల నుంచి గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం లభిస్తుందని తెలిపారు. చిన్న వ్యాపారాలు, సూక్ష్మ పరిశ్రమలు ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ అవకాశమని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని సంప్రదించాలని, అవసరమైన ధృవీకరణ పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశ్వర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాశ్, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ వెంకన్న, ఈడీసీ మేనేజర్ విక్రమ్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ రామేందర్, రాధిక శిరీష తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం.

### హాజరైన మహేందర్ జీ.



**మంగపేట ఫిబ్రవరి18, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించా రు. ఈ సమావేశగానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ మహేందర్ జి గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది, మండల ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతం పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ శంకరయ్య, డి ఈ రవి కుమార్, ఏఈలు వలి మొహమ్మద్, రోహిత్ ఎన్ హెచ్ ఏ ఐ ఏ ఇ రామ్మూర్తి ఎన్ పి డి సీ ఎల్ డి ఇ పురుషోత్తం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీ పవన్ మంగపేట తాసిల్దార్ శ్రీ తోట రవీందర్ ఎంపీడీవో భద్రు నాయక్ వ్యవసాయ అధికారి చెరాలు, ఎస్సై టివిఆర్ సూరి, మండల ప్రముఖులు పాల్గొనడం జరిగినది.



# విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్లు భవనాల.సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు. అవసరమైతే ప్రతిరోజూ అదనంగా రెండు గంటలు ఎక్స్ట్రా క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లండని అన్నారు. బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిమాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు. ఇంటర్మీడియట్ జీవితంలో టర్నింగ్ పాయింటని,ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలరన్నారు. భవిష్యత్ లో తి। (కృత్రిమ మేధస్సు) రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని, ఆ దిశగా ఆలోచించాలని చెప్పారు. బాగా చదివి తల్లిదండ్రులకు, గురువులకు, స్వంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంత మంది విద్యార్థినులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటారో, అంతమందిని చదివించేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. ।తిలీ, డాక్టర్, ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాపూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం



ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు. విద్యార్థులు ప్రతిరోజు 10 గంటలు కష్టపడి చదువుకోవాలని విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదవాలి. కళాశాలకు నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఆదివారం లోపు పాత బిల్డింగ్ ను కూల్చి నూతన బిల్డింగులకు కట్టడానికి ప్లాన్ చేయండని కమిషనర్ కు చెప్పారు. తిప్పర్తి ,కనగల్లు మండలంలో ఇప్పటికే జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ లు మాట్లాడారు. ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అశ్రప్ అమిర్ అలీ. కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు.

# ఏటూర్నాగారం వార్త

## విద్యార్థులు సేవా దృక్పథంతో పని చేయాలి : ఎం ఈ ఓ మల్లయ్య

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఫిబ్రవరి 18:**



సేవా దృక్పథంతో పనిచేయాలని ఎంఈఓ మల్లయ్య అన్నారు. స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ లో 30 మంది పిల్లలు ఎంపిక చేసి , వారికి కౌశల్ గైడ్స్ నూతన దుస్తులను స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కోఆర్డినేటర్ గోనె రవీందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆపదలో ఉన్న వారికి చేయూతనందించి ఆదుకోవాలని. దేశ రక్షణ దేశభక్తి పెంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాంబ శివరావు, ఉపాధ్యాయులు పద్మశ్రీ జాకీర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలవాల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాట యోధుడు శేఖర్ రెడ్డి

**డిండి, ఫిబ్రవరి, ప్రభాతవార్త,**



ప్రజా పోరాటపు వేగుచుక్కగా కార్మిక కర్షక పోరాటాల వెలుగు రేఖగా తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజల కోసం పాటుపడిన విరామ మెరగని కమ్యూనిస్టు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి 40వ, వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఎర్రజెండాలు చేతబట్టి డప్పు చప్పులతో కామ్రేడ్ శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్దకు ర్యాలీగా చేరి స్తూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం,కార్మిక కర్షకుల కోసం దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో మొదటి వరుసలో ఉండి ఉద్యమంలో అగ్రభాగాన నిలిచేవారని కామ్రేడ్ శేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి తన చివరిశ్వాస వరకు పనిచేస్తూ ప్రజల కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. దేవరకొండ తాలూకా యువజన కార్యదర్శిగా పనిచేసి నియోజకవర్గంలో యువజన సంఘాన్ని బలోపేతం చేశారని, ఖానాపూర్ సర్పంచిగా గ్రామ అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంక్షేమానికి పాటు పడ్డారని, మండలాలు ఏర్పాటు అయ్యాక మొదటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిండి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని, డిండి ఆయకట్టు దారుల ప్రధాన కార్యదర్శిగా,రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాల బలోపేతం కోసం విరామ మెరుగని కమ్యూనిస్టుగా ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని ఆయన జీవితం నేటి తరానికి, యువతకు,పార్టీ నాయకత్వానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చనిపోయి 40 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రజల్లో ఆయన చేసిన పోరాటాలు, కార్యక్రమాలు ప్రజలు మాట్లాడుకోవడం, చర్చించుకోవడం గర్వించదగ్గ విషయమని విజేందర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్డెమాను లచ్చయ్య, శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన జంగయ్య, కొత్తగొల్ల పెద జంగయ్య, తాటికొండ శ్రీను, వేముల శ్రీను, మాడ్గుల శ్రీను, దామోదర చారి, వెంకటయ్య,పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎస్ టి డబ్ల్యూ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18:**



గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సం ఘ 2026 క్యాలెండర్ ను శ్రీ దబ్బకట్ల జనార్ధన్ గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నలబోయిన కోటయ్య జిల్లా కార్యదర్శి శ్రీ జబ్బ రవి రాష్ట్ర కార్యదర్శి శ్రీ నల్ల బోయిన సమ్మయ్య మహిళ అధ్యక్షురాలు చంద్రకళ మరియు జిల్లా నాయకులు శ్రీ పాయం లక్ష్మణరావు మరియు గొర్ల ప్రకాష్ మరియు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ , మరియు మంకిడి రాజశేఖర్ మరియు ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అన్నవరం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ గిరిజనులకు విద్యనుఅందించడంలో ముందు ఉండాలని, గిరిజన విద్యార్థుల వికాసానికి తోడ్పాటు అందించాలని సూచించారు .

# శంఖు చక్ర నామాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తాయి

**పెద్దకాపర్తిలో తిరుమలనాథ స్వామి ఆలయంపై శంఖు చక్రాల ప్రతిష్ఠ**

**శంఖు చక్రాల వితరణ చేసిన సర్పంచ్ కాటం వెంకటేశం దంపతులు**





**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి ఆలయంపై శంకు చక్రాల ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం పద్మ దంపతులు సొంత డబ్బులతో ప్రత్యేకంగా శంకు చక్రాలను తయారు చేయించి ఆలయానికి సమర్పించారు. బుధవారం ఆలయంలో అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలతో పాటు శాస్త్రోక్తంగా శంఖు చక్రాల ప్రతిష్టాపన చేశారు. అనంతరం హోమం కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజ్ కుమార్ దంపతులతో పాటు పలువురు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందజేసి, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ శంఖు చక్రాలు వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకలని, ఆలయ గోపురంపై వాటి ప్రతిష్ఠతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని అన్నారు. భక్తులు దర్శించుకునే ప్రతి సందర్భంలో దేవునిపై నమ్మకం, భక్తి, సత్సంకల్పాలు బలపడతాయని పేర్కొన్నారు. శంఖు చక్రాల ప్రతిష్ఠతో ఆలయానికి కొత్త శోభ వచ్చిందని, గ్రామంలో భక్తి పరంపర మరింత బలపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సాగర్ల భానుశ్రీ భిక్షం, ఆవుల సుందరయ్య, అందే అండాలు రాములు, జోగు సురేష్, మాజీ ఎంపీటీసీ ముద్దసాని నీత వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, దేవస్థానం డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ, నరసింహ, చలమల్ల మసూద్ రెడ్డి, జిల్లా నరసింహ, వార్డు సభ్యులు ఏర్పుల యాదయ్య, సాగర్ల నవ్య శ్రీ, నాగరాజు, మర్రి హరీష్ రెడ్డి, జిల్లా ప్రశాంత్, ఏదుళ్ల అజిత్ రెడ్డి, తెల్సూరి సైదులు, నూతి వెంకటేశం, డాక్టర్ కిరణ్, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన కిశోర బాలికలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:**

అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసిన చిక్కీలు(పల్లిపట్టిలు) తిని కిశోర బాలికలు అస్వస్థతకు గురైన ఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రం2 పరిధిలోని లబ్దిదారులైన ఇద్దరూ బాలికలకు చిక్కీలు పంపిణీ చేశారు. అవి తిన్న బాలికలు వాంతులు చేసుకోవడంతో గమనించిన కుంటుంబ సభ్యులు డయల్ 100కు ఫోన్ చేసి స్థానిక ఆర్ఎంపీ వైద్యునితో చికిత్స అందించారు. అంతలోనే గ్రామానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది వైద్యసిబ్బందితో బాలికల ఇంటికి చేరుకొని మెరుగైన వైద్యం అందించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలికల ఆరోగ్య పరిస్థితి మెర్గనే ఉందని తెలిసింది. కౌమార దశ బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం పేరిట 14 18 ఏళ్లలోపు బాలికలు పౌష్టికాహారం అందిస్తుంది. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గడువు ముగిసిన వివరాలు చూడకనే పదార్థాలను అందించడంతో ఇలా జరిగిందని స్థానికులు తెలిపారు. ఇట్టి విషయంలో సూపర్వైజర్ రజితను వివరణ అడుగగా ప్రస్తుతం బాలికల ఆరోగ్యపరిస్థితి నిలకడగానే ఉందని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండ చూసుకుంటామని తెలిపారు.

# పశ్చిమ రోడ్ల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వినతి

సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

ఫిబ్రవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ని బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు మంత్రికి సమర్పించారు. నియోజకవర్గంలో పలు కాలనీలు మరియు ప్రధాన మార్గాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయని, ప్రజలకు రాకపోకలు కష్టతరంగా మారుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని ఆయన వినతి పత్రం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలను శ్రద్ధగా పరిశీలించి, సమస్యలను



దశలవారీగా పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి , రోడ్లు మరియు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ కూడా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో కి భారీ చేరికలు

కాజీపేట్ ఫిబ్రవరి18(ప్రభాత వార్త)



వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన దువ్వ.శ్రీకాంత్, నవీన్ ఆధ్వర్యంలో బిజెపి మడికొండ జోనల్ ప్రధాన కార్యదర్శి కుక్కల.రాకేష్, జోనల్ ఉపాధ్యక్షులు పండుగ.రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నుండి మస్కుల కిషన్, పత్రి జేమ్స్, పులి కిరణ్, దార నితిన్, రాహుల్, రాజ్ కుమార్ సుమారు 50 మందికి పైగా యువత బిఆర్ఎస్ పార్టీ చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో బొల్లికొండ వినోద్, కుమార్ బాబు పాల్గొన్నారు.

## మహిళల హక్కులు, రక్షణపై అవగాహన ఉండాలి

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)

మహిళలు తమపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించేందుకు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత దేవి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని వివో కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఖిసఖిఖి అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత దేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్ యమని, ప్రతి ఒక్కరూ తమ హక్కులను తెలుసుకోవాలని సూచించారు. అనంతరం సఖి కేస్ వర్కర్ భారతి మాట్లాడుతూ గృహ హింస, లైంగిక వేధింపులు, పని చేసే చోట ఎదురయ్యే ఇబ్బందులు మరియు అత్యాచార బాధితులకు సఖి కేంద్రం ద్వారా తక్షణ రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందుతుందని వివరించారు. ఆపదలో ఉన్న మహిళలు సత్వర సాయం కోసం ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181, చైల్డ్ లైన్ నంబర్ 1098 లేదా 0870 2452112, 7382983088 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ సదస్సులో సునీత, మానస, జయవర్ధన్, సీసీ శ్రీలత, సోని మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వోడితల

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన చిట్టి తిరుపతి రెడ్డి కుటుంబాన్ని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ పరామర్శించారు. గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువతో సన్మానించారు. శాఖ అధ్యక్షులు మండల సురేందర్, రాగం రమేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

భారీ శోభాయాత్ర భారీ బహిరంగ సముఖ్యఅతిథిగా పాల్గొననున్న గోషా మాల్ ఎమ్మెల్యే రాజా సింగ్

ఫిబ్రవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:చత్రపతి మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నేడు వరంగల్ లో భారీ శోభాయాత్ర భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వరంగల్ సంయోజాక్ చత్రపతి శివాజీ తెలియజేశారు. ఈ శోభాయాత్ర బైక్ ర్యాలీతో కాజీపేట కడిపికొండ బ్రిడ్జి నుంచి మొదలై సుబేదారి, అదాలత్, నక్కలగుట్ట, హనుమకొండ చౌరస్తా, ములుగు రోడ్డు, ఎంజీఎం మీదుగా వేణుగోపాల స్వామి టెంపుల్ ఎదురుగా కొత్తవాడలోని తోట గ్రౌండ్ వరకు ఉంటుందని బైక్ ర్యాలీ అనంతరం తోట గ్రౌండ్లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వరంగల్ సంయోజాక్ చత్రపతి శివాజీ ప్రెస్ మీట్ తెలియజేశారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విచ్చేయుచున్నట్లు తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా శోభయాత్ర చేయడం జరుగుతుందని అన్నారు. ఈసారి మరింత ఉత్సాహంగా జరుపుటకు ముఖ్యఅతిథిగా గోషా మాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విచ్చేయుచున్నారని అన్నారు. కాబట్టి కాజీపేట హనుమకొండ వరంగల్ హిందూ యువకిశోరాలు వేలాదిగా తరలివచ్చి ఈ శోభాయాత్రను, బహిరంగ సభను విజయవంతం చేసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ సూర్య ప్రకాష్ రెడ్డి, వరంగల్ సంయోజాక్ చత్రపతి శివాజీ, ప్రత్యేక ఆహ్వానితులుగా రామ్ శర్మ, ప్రవీణ్ దాదా, సాగర్, అఖిల్ యాదవ్, అనిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోండి

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 18(ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ గ్రామంలోని ప్రజలందరూ తపాలా శాఖ అందిస్తున్న వివిధ రకాల పొదుపు పథకాలను, బీమా సేవలను సద్వినియోగం చేసుకోవాలని గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ బొల్లం పల్లి అజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో మృతి చెందిన బీమాదారుడు గడల రాజయ్య వారసురాలు భార్య రాజమ్మకు రూ. 3,75,000/ విలువైన తపాలా బీమా చెక్కును సర్పంచ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇతర ప్రైవేట్ బీమా కంపెనీలతో పోలిస్తే, తపాలా శాఖ బీమా పూర్తి కేంద్ర ప్రభుత్వ హామీతో నడుస్తుందని అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ అందించే ఏకైక సంస్థ తపాలా శాఖ అని కొనియాడారు. ప్రతి కుటుంబం తపాలా బీమా తీసుకోవడం ద్వారా తమ కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో ఆర్థిక భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు.. ఆయన అకాల మరణం చెందడంతో, నిబంధనల ప్రకారం బోనస్‌తో కలిపి మొత్తం రూ.3,75,000/లను ఆయన కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ లక్ష్మీ ్ర, సత్య బాబు, మాజీ సర్పంచ్‌లు ఎర్రబెల్లి తిరుపతి రావు, సల్ఫాల తిరుపతి యాదవ్, భీమదేవరపల్లి పోస్ట్ మాస్టర్ జక్కు రజనీకాంత్, ఎం ఒ ఓదెలు, గట్లనర్సింగాపూర్ పోస్ట్ మాస్టర్ తిరుపతి నాయక్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్లు రవీందర్, లంకదాసరి సంపత్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ధర్మసాగర్‌లో 350 ఉచిత సైకిళ్ల పంపిణీ

ధర్మసాగర్ ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త ):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు 350 సైకిళ్లను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు గుండె విజయరామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి దోహదం చేసే ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు దూరంగా వెళ్లాల్సిన విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్ డాక్టర్ గుండె రాహుల్ డాక్టర్ గుండె స్వాతి డాక్టర్ మురళి కృష్ణ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ తరఫున భైరపాక కుమార్ ధర్మసాగర్ మండల అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్ చిల్పూర్ మండల అధ్యక్షులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు గాజుల సంపత్ యుగేందర్ శ్యామ్ రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడానికి చేపట్టిన ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమం సామాజిక సేవలో ఒక ఆదర్శంగా నిలిచింది. గ్రామీణ విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన ఈ సేవా కార్యక్రమాన్ని ప్రజలు అభినందిస్తున్నారు

## నేషనల్ సైన్స్ డే సందర్భంగా కన్వాస్ పెయింటింగ్ వేసిన పోలేపాకసునయన

ఫిబ్రవరి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:నేషనల్ సైన్స్ డే (ఫిబ్రవరి 28) సందర్భంగా వరంగల్ చరిత్రలో మొట్టమొదటిసారిగా "రుద్రమ వి.01 మోడల్ రాకెట్ ను ప్రయోగించనున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన కుమారి పోలేపాక సునయన హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని బుధవారం కలిసి ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రతిబింబించేలా తాను స్వయంగా వేసిన కన్వాస్ పెయింటింగ్‌ను అందచేశారు. ఈసందర్భంగా కాళోజీ కళాక్షేత్రం బ్యాక్‌డ్రాప్‌లో ఖిరుద్రమఖి రాకెట్ ప్రయోగాన్ని, ఈ ప్రాజెక్టులో కీలక వ్యక్తులను పెయింటింగ్‌లో అద్భుతంగా చిత్రించారని వెంకట్రామ్ రెడ్డి సునయన ను ప్రత్యేకంగా అభినందించారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు కళా రంగంలో కూడా మన వరంగల్ యువత ఇలాంటి చొరవ చూపడం నిజంగా గ్రేట్ అని..సునయనకు మరిన్ని విజయాలు అందాలని ఆశించారు. అలాగే రాకెట్ లాంచింగ్ రోజు తప్పకుండా రావాలని.. ఇలాంటి మరిన్ని చిత్రాలు అందించాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట/ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**

పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు నిర్మించుకోలేని వారికి ప్రతిష్టాత్మకంగా కొరియన్ టెక్నాలజీ తో 5 లక్షల్లో వారే నిర్మించి ఇచ్చే విధంగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన ముగ్గు పోసి, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని



అమలు చేసిందని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా ప్రజలకు అందజేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ప్రజలను మాయమాటలతో మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ మాట తప్పని ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే నాగరాజును శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకటేశ్వర్లు, ఐనవోలు దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, డైరెక్టర్ గుంటి కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమ్మయ్య గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## అరూరి రమేష్‌వి అన్నీ వ్యాపార రాజకీయాలే కుల్ల యాకాంతం

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



పదేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని వ్యాపార అడ్డాగా మార్చిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శించే నైతిక హక్కు లేదని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో అరూరి రమేష్ అభివృద్ధి పేరుతో కేవలం సెటిల్మెంట్లు, భూ దందాలే చేశారని ఆరోపించారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చడం వల్లే ప్రజలు అరూరిని నియోజకవర్గం నుండి తరిమికొట్టారని, మండలానికో గెస్ట్ హౌజ్ కట్టుకుని సేవ పేరుతో అక్కడ సెటిల్మెంట్లు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చకచకా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఓటమి తట్టుకోలేక అరూరి చేస్తున్న అసత్య విమర్శలను ప్రజలు నమ్మరని, ఇకనైనా తీరు మార్చుకోకపోతే ప్రజలే తిరగబడతారని కుల్లా యాకాంతం హెచ్చరించారు.

## కుటుంబ సభ్యులు మందలించడంతో వివాహిత ఆత్మహత్య

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



భర్త మానసిక స్థితి సరిగా లేదనే బాధకు తోడు, కాపురానికి వెళ్లాలని తల్లి మందలించడంతో మనస్థాపం చెందిన ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నాంపెల్లి కుమారస్వామి కుమార్తె అనూష (30) కు తొమ్మిదేళ్ల క్రితం తొర్రూరుకు చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు కలడు. బాబు పుట్టినప్పటి నుండి అనూష భర్త మానసిక స్థితి దెబ్బతినడంతో, ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భర్త ఆరోగ్యం సహకరించకపోవడంతో అనూష తన పుట్టినిల్లైన ఇల్లందకు వచ్చి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఈ నెల 16వ తేదీ ఉదయం 7:00 గంటల సమయంలో అనూష తల్లి కొమురమ్మ ఆమెతో మాట్లాడుతూ.. తిరిగి అత్తగారింటికి వెళ్లి కాపురం చేయమని మందలించింది. దీనికి అనూష స్పందిస్తూ పిచ్చోడితో సంసారం చేయమంటావా అని ఆవేదన వ్యక్తం చేస్తూ క్షణికావేశంలో ఇంట్లోని గడ్డి మందు (పురుగుల మందు) తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృత్యువుతో పోరాడుతూ 17వ తేదీ రాత్రి 11:45 గంటలకు అనూష తుదిశ్వాస విడిచింది. మృతురాలి తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఇల్లంద ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**

జిల్లా స్థాయి సీఎం కప్2026 పోటీల్లో ఇల్లంద శ్రీబీళీ విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగంలో కె. విగ్నేష్, యోగాలో ఎ. సాయిరాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందని పాఠశాల హెచ్.ఎం ఆర్.కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య విద్యార్థులను సన్మానించి అభినందించారు. పి.ఈ.టి భవాని మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఈనెల 20 నుండి 24 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సుజాత,సీతారాం రెడ్డి, అంజయ్య, రాజు,శ్రీనివాస్, సర్వర్,శోభ,మాధవి,శ్రీధర్,జ్యోతి లు పాల్గొన్నారు.



## కేఆర్ అంటేనే కమిట్మెంట్

### మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై ఫైర్

### కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకట్య

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



కేఆర్ అంటేనే కమిట్మెంట్ తో పని చేస్తున్నాడని నీలా కాంట్రాక్టర్ గా దోచుకోలేదని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య ధ్వజమెత్తాడు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంట్రాక్టర్ల రాజ్యం నడిచిందని, కానీ నేడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సారథ్యంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. ఆనాడు కాంట్రాక్టులు చేసి సంపాదించిన డబ్బు సంచులతో బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్నావని హేద్దేవా చేశారు. తెలంగాణ వాదంతో ప్రజలు నిన్ను గెలిపిస్తే, పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇచ్చావా? రేషన్ కార్డులు ఇచ్చావా?“ అని ప్రశ్నించారు. దళిత బంధు పథకంలో కూడా 30 శాతం కమిషన్లు వసూలు చేసిన ఘనత నీదని అన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం మొన్న బీజేపీ, నిన్న బీఆర్ఎస్ అంటూ గోడమీద పిల్లిలా పార్టీలు మారే నీచ చరిత్ర అని అన్నారు. అలాంటి నీకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శించే నైతిక అర్హత లేదని హెచ్చరించారు. ఐపీఎస్ అధికారిగా పని చేసి రిటైర్డు అయి ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే ని ఎన్నికల్లో ప్రజలు 1.20 లక్షల ఓట్లతో ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం. మున్సిఫ్ కోర్టు, సబ్ జైలు ఏర్పాటు. 100 పడకల ఆసుపత్రి, క్రీడా మైదానాల సాధన. అడిగిన వెంటనే అర్హులైన పేదలకు ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు. ఇలా ఒక విజన్‌తో, కమిట్‌మెంట్‌తో కేఆర్ నాగరాజు పనిచేస్తున్నారని కొనియాడారు. కేఆర్ అంటేనే కమిట్మెంట్.. కమిట్మెంట్ అంటేనే కేఆర్ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి,మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,సీనియర్ నాయకులు గడ్డం సమ్మయ్య గౌడ్,మహ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:**



మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల మురళికృష్ణ ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగిన ఖోఖో పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా యువజన క్రీడా అధికారి రఘు. తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ యారా ముకుందరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ నెల 20 నుండి 23వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నల్గొండలో జరుగనున్నాయని రఘు తెలిపారు.

## నిమ్మని శేఖర్ రావును కలిసిన వర్ధన్నపేట మున్సిపల్ పాలకవర్గం


**వర్ధన్నపేట/ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, చైర్మన్, వైస్ చైర్ పర్సన్‌లుగా బాధ్యతలు చేపట్టిన పాలకుర్తి సారంగపాణి, నేతవత్ శిభారాణి రాజేందర్ లు బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది నిమ్మని శేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం మొదటిసారిగా నిమ్మని శేఖర్ రావు నివాసానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లను ఆయన శాలువాలతో సన్మానించిన అనంతరం వర్ధన్నపేట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా శేఖర్ రావు ఆకాంక్షి ంచారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, తిరుపెల్లి వాణి కుమారస్వామి, కమిలి ఖీమా నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు ముగింపు

**వర్ధన్నపేట/ ఫిబ్రవరి 18 ప్రభాత వార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం, వరంగల్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన భారత పన్ను వ్యవస్థ అనే రెండవ రోజూ జాతీయ వర్చువల్ సదస్సు బుధవారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు వేడుకలో ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ (దిదిని) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఏ అర్పన్ బోరా బిళీగి విధానంపై, సిఏ శిరీష్ కుమార్ కేంద్ర బడ్జెట్ 2026 మరియు దేశ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావంపై అవగాహన కల్పించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో పన్నుల ప్రాముఖ్యతను, డిజిటలైజేషన్ ఆవశ్యకతను వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి 190 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ బి. విష్ణుకుమార్, డాక్టర్ జి. రజిత మరియు వాణిజ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, ఎసిపిలతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి మార్చి16వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఇందులో 4211మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని, ఇందుకు జిల్లాలో 16పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు నిర్దేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలురాసే



విద్యార్థులకోసం ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హాల్‌టిక్కెట్ పైన క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారని, తద్వారా ఆ కోడ్‌ను స్కాన్‌చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే, ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టెలి మానస్ నెం.14416కి ఫోన్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం: 9550371371 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాలవద్ద ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటుచేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు. అలాగే జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. కొడకండ్ల, పాలకుర్తి, జాఫర్‌గడ్, నర్మెట్ట దేవరుప్పల రూట్లలో ఎక్కువ బస్సులు నడపాలన్నారు. గతఅనుభవాలను దృష్టి పెట్టుకుని పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటుతో పాటు ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందోబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి, విద్యుత్, విద్యాశాఖ, మెడికల్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా ఎన్‌డీఆర్ఎఫ్ మాక్‌డ్రిల్

**విపత్తుల సమయంలో జాగ్రత్త చర్యలపై అవగాహన**

జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :





అకాల వర్షాలు, విపత్కర పరిస్థితుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపైన ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ప్రజల్లో విపత్తులపట్ల అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైదరాబాద్‌కు చెందిన 10వ బెటాలియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) బృందం ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ ముఖేష్ కుమార్, సెకండ్ ఇన్‌చార్జ్ ఏఎస్పై రొడ్డా మద్దిలెట్టి బృందంలోని హెడ్‌కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ ఇతర సిబ్బంది అలాగే జిల్లా మెడికల్‌కాలేజ్ బృందం, జిల్లా అగ్ని మాపాకశాఖ అధికారులు అకాలవర్షాలవల్ల వరదలు సంభవించినప్పుడు ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, తక్షణమే ఎలా స్పందించి ఎలా బయట పడాలి అనే తదితర అంశాలపైన బుధవారం జిల్లాకేంద్రంలోని నెల్లుట్ల చెరువు వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుండపోతగా వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని వరదల్లో చిక్కుకున్నప్పుడు ఎలాబయట పడాలో తెలుసుకునేందుకు ఈమాక్ డ్రిల్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో విపత్తు నివారణలో భాగంగా ప్రాణనష్టాలను నివారించడంలో ఎన్‌డీఆర్ఎఫ్, మెడికల్, ఫైర్ అధికారులపాత్ర కీలకమన్నారు. అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్, మెడికల్ బృందం, వరదల్లో చిక్కుకున్న ప్రజలు ఎలా బయటపడాలి, ఈత వచ్చినవారు, అలాగే ఈతరాని వారు ఎలాంటి ట్రిక్స్‌ని పాటించాలి, ఎవరి ప్రాణాలకైనా ముప్పువాటిల్లితే వారిని ఎలాకాపాడాలి, తక్షణమే తీసుకోవలిసిన చర్యలపైన ప్రాక్టికల్‌గా చక్కగా వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ పరిస్థితులను ఎలాఎదుర్కోవాలి, గృహల్లో గ్యాస్‌వాడకంపట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలి అనే అంశాలమీద అగ్నిమాపాక అధికారులు వివరంగా తెలియచేశారు. మాక్‌డ్రిల్ నిర్వహణ వల్ల చాలా అవగాహన కలిగిందని, ఇలాంటి కార్యక్రమాలు భయాలను తొలిగించి తక్షణమే తీసుకోవలిసిన చర్యలను సులభంగా అర్థం చేసుకునే అవకాశాన్ని కలిగిస్తాయని, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్డీవో గోపిరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, లింఘాలఘనపూర్ తహసీల్దార్, సీజెబిటీలో జరుగుతున్న ట్రైనింగ్‌లో ఉన్న ఐదు మండలాల సర్పంచ్‌లు(చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, జాఫర్ఘడ్, రఘునాథపల్లి, లింఘాల ఘనపూర్ ) పాల్గొన్నారు.

---

## బాధిత కుటుంబానికి ఓల్ఓసీ చెక్కు అందచేత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



బసిరెడ్డిపల్లి గ్రామనిరుపేద కుటుంబానికి రూ. 2.50లక్షలు విలువైన ఎల్ఓసీ చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అందజేశారు. డ్డుబండ శ్రీను బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా స్థానిక గ్రామసర్పంచ్ నల్ల మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు బాలగొని కనకయ్య కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా రూ. 2.50లక్షల ఎల్ఓసీ ని మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నల్ల మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు బాలగొని కనకయ్య, జిల్లా సీనియర్ నాయకులు ఎదునూరి రవీందర్, నాయకులు బైరోగోని వెంకటయ్య, కొన్నబోయిన నూతన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలగడ్డ జీపీలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

నర్మెట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



నర్మెట మండలంలోని ఇప్పలగడ్డ గ్రామ పంచాయతీలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఇప్పలగడ్డ గ్రామసర్పంచ్ ధరావత్ రాజమణి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు నర్మెట విద్యుత్‌శాఖ అధికారి ఏఈ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ఇతర సమస్యలవల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా ఏ ఈ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ ధరావత్ వినోద్, యువ నాయకులు చంద్రశేఖర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## శ్మశాన వాటికలో అభివృద్ధిపనులు నాణ్యతతో గడువులోగా పూర్తిచేయాలి



జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

శ్మశాన వాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూపార్క్‌లో కొనసాగుతున్న శ్మశానవాటిక అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, ప్రణాళిక ప్రకారంఅమలు పరిస్థితి, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పరిశీలన సమయంలో శ్మశానవాటికలో చేపడుతున్న అభివృద్ధి పనులైన అంతర్గత రహదారులు, నీటి వసతులు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజ్ ఏర్పాట్లు, లైటింగ్ సదుపాయాలు, హరిత వాతావరణం కల్పన ప్రజలకు సౌకర్యవంతంగా ఉపయోగపడే ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. పనులు నాణ్యతతోపాటు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనులు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించే విధంగా ఉండాలన్నారు. శ్మశానవాటికలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపాలిటీ, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పెయింటింగ్ వేయించిన ఉపాధ్యాయురాలు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలం మంగళిబండతండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రౌండ్ల స్వప్న పాఠశాలను తన సొంతడబ్బులతో రంగులు వేయించారు. చిన్నారులు చదువుకుంటున్న తరగతి గదులు ఆకర్షణీయంగా లేకపోవడం ఉపాధ్యాయురాలిని కలిచివేసింది. సమస్యలమధ్య విద్యార్థుల చదువులు సాధ్యంకాదని తలచిన ఉపాధ్యాయురాలు పిల్లలు చదివేచోటు ఆనందంగా ఉండాలని ముందడుగు వేశారు.

**– సొంత ఖర్చుతో రంగులు...:** వచ్చాం. పాఠాలు చెప్పాం.. వెళ్లాం... అనుకుంటున్న ఈరోజుల్లో ఇలాంటి ఉపాధ్యాయురాలు ఉండటంపై విద్యార్థులకు గొప్పవరంగా చెప్పవచ్చు. సొంత డబ్బులతో రంగులు కొనుగోలు చేసి గోడలకు వేయించి పాఠశాలకు కొత్త రూపు తెచ్చారు. అక్షరాలు, సంఖ్య, జంతువుల బొమ్మలు, జాతీయ చిహ్నాలు. ప్రకృతి దృశ్యాలు.. ఇలా పిల్లలకు ఉపయోగపడే విధంగా గోడలపై స్వయంగా చిత్రాలు వేశారు. పాఠ్యాంశాలను గోడలపైనే చూపించడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచే ప్రయత్నం చేశారు.

## ప్రమాదాల నివారణకు బారికేడ్ల ఏర్పాటు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

ఆలింపూర్ గ్రామంవద్ద నేషనల్ హైవేపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాల నియంత్రణ కోసం ఎస్ఐ హమీద్ అనుమతితో వాహనాల వేగాన్ని కొంత నియంత్రణకు మూడుపోట్ల, అలింపూర్ బస్‌స్టాప్, స్కూల్, పెద్దమ్మగుడి మలుపు దగ్గర బారికేడ్స్ ఏర్పాటు చేశారు. వాస్వీక్ ఫౌండేషన్ చెర్మన్ నిడిగొండ నరేష్ బారికేడ్స్ బహుకరించారు.

# రంగాయ చెరువుకు బీటల గండం

**-పట్టించుకునే నాథుడు కరువయ్యాడు**
**అంటున్న ఆయకట్టు రైతులు**
**-పాలకులారా**
**పట్టించుకోండి...!అధికారులారా పర్యవేక్షించండి**

నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త





నల్లబెల్లి మండలం తోపాటు నర్సంపేట, చెన్నరావుపేట, దుగ్గొండి, మండలాలకు గోదావరి జలాలతో సాగునీరు అందించే రంగాయ చెరువు కట్టకు బీటల గండం పట్టుకుంది. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారు రంగయ్య చెరువు గురించి తెలియని వారంటూ ఎవరూ లేరు. గత కొంతకాలంగా రంగయ్య చెరువు కట్టపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కరువై కట్టపై పలుచోట్ల బీటలుబారి కట్టంతా శిథిలావస్థకు చేరుకుందని ఆయకట్టు రైతులు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల కట్టపై సుమారు నాలుగు నుండి ఐదు ఫీట్ల కైభారంతో గుంతలు ఏర్పడి ప్రమాద సూచికలు కనిపిస్తున్నాయి. రాబోయే వర్షాకాలం సీజన్లో నీటి ప్రవాహ తాకిడికి ఈ రంగా చెరువు కట్ట పలుచోట్ల బుంగలు పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి రంగాయ చెరువులోకి గోదావరి జలాలను రప్పించి ఆ జలాలతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి అన్నదాతలు మూడు పంటలు పండించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు సాగునీరు అందించే కన్నతల్లి లాంటి రంగాయచెరువు కట్టకి ఇలా బీటలు పడుతున్న పట్టించుకునే నాధుడు కరవడంపై రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పాలకులారా మా రంగాయ చెరువును పట్టించుకోరా..! అధికారులారా మా రంగాయ చెరువు కట్టపై పర్యవేక్షణ ఏది..! అని ఆయకట్టు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పాలకుల తోపాటు సంబంధిత శాఖ అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించి శిథిలావస్థలో ఉన్న రంగా చెరువు కట్టను నాణ్యతగా మరమ్మతులు చేపట్టి పలు సంవత్సరాల పాటు పటిష్టంగా ఉండే విధంగా పనులు చేపట్టాలని సమీప గ్రామ రైతులు ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



కెనాల్ను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి అన్నారు. తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ఇటికలపల్లి శివారులో గల ఎల్ఎండీసీ-3 కెనాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ యొక్క ఎల్ఎండీసీ-3 కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామం నుండి దామరచెరువు వరకు నిర్మాణం చేయాలన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితమే ఈ కెనాల్ కు సంబంధించిన ల్యాండ్ ఆక్వేషన్ చేయడం జరిగిందన్నారు. కానీ సంబంధిత మేఘ కంపెనీ కాంట్రాక్టర్ మధ్యలోనే అసంపూర్తిగా పనులు వదిలి వేయడం జరిగిందన్నారు. ఈ కెనాల్ నిర్మాణం పూర్తిచేస్తే దాదాపు 2000ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఈ కెనాల్ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు .సంబంధిత ఏఈ కెనాల్ వద్దకు వస్తే మేఘ కంపెనీ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మేఘ కంపెనీ కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి నిర్మాణం చేపట్టేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి పదవ వార్డ్ మెంబర్ లింగ దారి శంకర్, నూకలమర్రి సదానందం, మహేందర్ ,భూసాని జితేందర్,గొర్రె శివ కృష్ణ ,గొర్రె స్వామి, ఎంబడి స్వామి రైతులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడలు రాజకీయంగా ఎదగాలి

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్పూర్తితో రాజకీయంగా ఎదగాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని కంఠ మహేశ్వరుని ఆలయం ఆవరణలో వరంగల్ జిల్లాలో ఇటీవల నూతనంగా కౌన్సిలర్ లుగా ఎన్నికైన వేముల సంధ్య సాంబయ్య గౌడ్, జూలూరి రోజా రాణి, దొమ్మటి రమ్యసంతోష్ గౌడ్లకు గౌడ కులస్తులకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ జిల్లాకమిటీ,నర్సంపేట జిడబ్ల్యుఎస్, నర్సంపేట పట్టణ గౌడ సంఘాల నాయకులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్,గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల క్రితమే సామాన్య గీత కార్మికుల కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 12 కోటలను జయించి గోల్కొండ కోట పరిపాలన చేసిన చక్రవర్తిగా పేరు గడించడం జరిగిందన్నారు.ఈ రోజు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన రాజకీయంగా వెనుకబడి పోతున్నామన్నారు.గౌడ కులస్తులు ఐక్యతగా ఉండి అభివృద్ధి చెందాలని తెలిపారు.అనంతరం నూతన గౌడ కౌన్సిలర్ కు శాలువ, షీల్డ్, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గిరాగాని సాంబయ్య గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, తాళ్లపెల్లి చంద్ర మోళి గౌడ్,జూలూరి మనీష్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, మర్ద గణేష్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,వేముల ఐలు సమ్మయ్య గౌడ్,నాగెల్లి సారంగం గౌడ్, గండి నర్సయ్య గౌడ్,నాతి సదానందం గౌడ్, గాదెగోని బాబు గౌడ్,కక్కెర్ల అశోక్ గౌడ్, తాళ్లపెల్లి కృష్ణ గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, గండి రాము గౌడ్, బూర వేణు గౌడ్, వేముల కృష్ణ గౌడ్,తాబేటి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో అంతర్గత మూల్యాంకన పరిశీలన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి అంతర్గత మూల్యాంకన పరిశీలన కార్యక్రమం చేపట్టారు. వార్షిక పరీక్షల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సంబంధిత బృందం సభ్యులు ఆయా పాఠశాలలకు చేరుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ప్రభాకర్ రావు నేతృత్వంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నల్లతీగల యాకయ్య, పాపయ్యపేట ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ కొండ కృష్ణమూర్తిలు ఉప్పరపల్లి, కోనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చేరుకున్నారు. ఆయా పాఠశాలల్లో పరిశీలకుల బృందం విద్యార్థుల రికార్డులు, ప్రాజెక్ట్ పనులు, నోట్బుక్స్ మూల్యాంకన విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ, మూల్యాంకన ప్రమాణాలు, మార్కుల కేటాయింపు విధానం నియమావళి ప్రకారం నిర్వహించబడుతున్నట్లు గమనించారు. అలాగే ఇతర ఉన్నత పాఠశాలలో సైతం ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయతో పాటు పరీక్షల ఇంచార్జి రాగి శశిధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నాయిని బ్రాహ్మణ కౌన్సిలర్‌కి ఘన సన్మానం



నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 19వ వార్డు నూతన కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్‌కు ఘన సన్మానం చేశారు. . సంఘం అధ్యక్షులు గొలనకొండ రవీందర్ కుల బాంధవుల ఆర్థిక పలు ఇబ్బందులు వివరించగా నూతన కౌన్సిలర్ మాట్లాడుతూ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు ప్రభుత్వం నుండి నిధులు సంక్షేమ పథకాలు సేవా దృక్పదాలు నాయిని బ్రాహ్మణ వృత్తి బాధ్యులు డబ్బా దుకాణాల పరిస్థితులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సమపాలు న్యాయంతో ప్రజలకు మాట తప్పకుండా క్షేమాభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని బ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు గొలనకొండ రవీందర్, గౌరవ అధ్యక్షులు బైరి రంగయ్య, ఉపాధ్యక్షులు వల్లాజి సురేష్ జిల్లెల్ల శ్రీనివాస్ సూత్రపు సాంబయ్య ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల రవీందర్, కోశాధికారి ఎడ్ల ప్రభాకర్ ముఖ్య సలహాదారులు మద్ది కుంట్ల యాదగిరి చల్ల సోమనర్సయ్య మొగిలిచర్ల దయాకర్ కార్యవర్గం సూత్రపు సుధాకర్ బైరి కృష్ణ మురాహరి మల్లయ్య శ్రీరాముల యాకాంబ్రం కందికొండ సంతోష్ దడిగెల రవి మొగిలిచర్ల రాజు మల్లాజీ రమేష్ మోహన్ ఎలకంటి మారుతి సదానందం వంశీకృష్ణ యాసాల రాజు మొగిలిచర్ల నరసయ్య రాజానంద్ మల్లాజీ బిక్షపతి పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మహేశ్వరంలో గల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోతే సమ్మిరెడ్డి పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ బాగా ఉపయోగించుకోవాలని తెలిపారు. పిల్లలు బాగా చదివి మంచి మార్కులు తీసుకొచ్చుకోవాలని ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రామానంద్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రామానంద్ ఎల్లవేళలా మేము మీకు విద్యార్థుల కు సహకరి స్తాము అన్నారు. వైస్ చైర్మన్ గంధం నరేందర్ కౌన్సిలర్లు,బుస శిరీష రాజు, భూక్య మాతృ రాథోడ్, ఏపూరి శ్రీనివాసరెడ్డి మాదాసి రవిలకు లయన్స్ క్లబ్, పాఠశాల యాజమాన్యం సన్మానం చేశారు .లైన్స్ క్లబ్ సెక్రటరీ ఇంద్రసేనారెడ్డి, కోశాధికారి ఎండి యాకూబ్, గీతాంజలి ఫౌండర్ శ్రీ సుబ్బారెడ్డి, కాకతీయ గురుకుల ఫౌండర్, కమలాకర్, రాజిరెడ్డి ,కాకతీయ ప్రిన్సిపల్ మాధవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అర్జునసాగర్, వేణుబాబు ,శ్రీలత,రాజేశ్వరి మేడం రమేష్, శ్రీలత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సరిత బాయ్, సారంగపాణి పాల్గొన్నారు.

## ఛత్రపతి జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పట్టణంలో నిర్వహించే ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి వేడుకలను హిందూ భక్త బాంధవులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శివాజీ మహారాజ్ యువసేన మండల అధ్యక్షుడు తిమ్మాపురం శివ పిలుపునిచ్చారు.గురువారం నర్సంపేట పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించేశివాజీ మహారాజ్ శోభ యాత్రలో హిందూ భక్త బాంధవులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పట్టణంలో సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు మహా శోభాయాత్ర నిర్వహిస్తారని , అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఏం పేడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టేకుమట్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసును బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభంతో ఏం పేడు, వావిలాల పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతంగా కానుంది అన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజలు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్య వంతముగా ఉందన్నారు. గ్రామీణ ప్రజల



అభివృద్ధితో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని, ప్రజల అవసరాలకు అనుకూలంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఏం పేరు గ్రామ సర్పంచ్ ఈసంపల్లి హారిక, హుజురాబాద్ ఆర్టీసీ డిఎం అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పరీక్షలో సత్తా చాటిన గొర్లవీడు విద్యార్థులు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**



ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ , ద్వితీయ స్థానాలలో గొర్లవీడు విద్యార్థులు వరుణ్ తేజ మరియు గీతిక కైవసం చేసుకోవడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ తెలిపారు . ఫీజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ప్రతిభ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం శాస్త్రీయమైన ఆలోచనలు పెంపొంది భవిష్యత్ కాలంలో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఇలాంటి ప్రతిభా పరీక్షల వల్ల ఏర్పడుతుందని కాబట్టి ప్రతి విషయనిపుణులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందజేయబడుతుందని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకుంటూ విద్యాభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, ఈ కార్యక్రమములో మండల ఇంచార్జి ఈశ్వరి , శ్రీనివాస్ , ఉపాధ్యాయులు సుభాకర్ రెడ్డి , కవిత , రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

## మృత కుటుంబాలకు సరుకుల పంపిణీ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



హెల్పింగ్ హ్యాండ్ టీం గొర్లవేడు ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులను హెల్పింగ్ హ్యాండ్ టీం సభ్యులు చిదురాల రవితేజ, బొమ్మనేని అశోక్, చిదురాల రవి వర్మ, శివరాత్రి వేణు, శిరుపా లక్షీ ్మనారాయణ, చిదురాల ఆనందం, గోపు శ్రీధర్, శ్రీకాంత్, శివ, రత్నాకర్ తదితరు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు హాజరైన వారికి ఓడి చెల్లింపు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకారం తెలిపిందని ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ఆన్ డ్యూటీ చెల్లించాలని కోరినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ విషయంలో ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నతాధికారులను కలసి విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ చెల్లించాలని కోరడంతో సానుకూలంగా స్పందించి చెల్లించుటకు అంగీకారం తెలిపిందని వారు వెల్లడించారు. సింగరేణి ఉద్యోగులకు ఓడి మాస్టర్ చెల్లించుటకు కృషి చేసిన జన ప్రసాదు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ చర్చలు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన గౌడ సంఘం నేతలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొంది, ఇటీవలె చైర్మన్ గా బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గౌడ సంఘం నేతలు వారికి శాలువాలు కప్పి, స్వీట్లు పంచి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ చైర్మన్ గా బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా అంబాల శ్రీనివాస్ లు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు పదవులు దక్కడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూనే, గౌడ సంఘం సమస్యలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. భూపాలపల్లిలో గౌడ సంఘం కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం తో పాటు, గౌడ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి నర్సింగం గౌడ్, గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సంపత్ కుమార్ గౌడ్, జిల్లా నాయకులు కొండపాక సాంబయ్య గౌడ్, కంకటి రాజవీరు గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, బుర్ర లక్ష ్మణ్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గైని ఎల్లగౌడ్, సదానందం గౌడ్, జగన్ గౌడ్, రమేష్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్రా అశోక్ గౌడ్, గట్టు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజం నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళం వేసిన గ్రామస్తులు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**



భూపాలపల్లి మండలంలోని ఆజం నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గ్రామస్తులు బుధవారం తాళం వేశారు. వైద్యులు సిబ్బంది సరైన సమయానికి రావడం లేదని సరైన వైద్య చికిత్సలు అందడం లేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తూ తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. కాగా ఈ విషయమై సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రమోద్ కుమార్ వివరణ కోరగా బుధవారం యధావిధిగా 8 :15 గంటలకే విధులకు హాజరైనట్లు వివరించారు అప్పటికే ఐదుగురికి చికిత్స కూడా అందించామని కావాలనే కొంతమంది అందుబాటులో ఉన్న వైద్యురాలిని స్టాఫ్ నర్స్ ను బయటకు పంపించి పలువురు గ్రామస్తులు తాళం వేశారని ఆయన స్పష్టం చేశారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పెద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో షీ టీం భరోసా అవగాహన సదస్సు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు షీ టీం మరియు భరోసా సంయుక్తంగా పెద్దాపూర్ పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించి, అపరిచితుల ఫోన్/వీడియో కాల్స్ కు స్పందించవద్దని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.మహిళలు, విద్యార్థినుల భద్రతకు షీ టీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఎవరికైనా అసభ్య ప్రవర్తన ఎదురైతే ధైర్యంగా 8712658162కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫిర్యాదుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అవసరమైతే కౌన్సిలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.స్కూల్, హాస్టల్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి, ఘటనలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది మరియు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**



తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల భూపాలపల్లి జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీయోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.. జిల్లా అధ్యక్షుడిగా సుంకరి వెంకట్, ఉపాధ్యక్షులు రాజేష్, స్వప్న కుమారి, ప్రధాన కార్యదర్శి రాజకుమార్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులుగా వెంకటరమణ, సదానందం ,రాజేందర్, రాజుకుమార్, రాజశేఖర్, రాజు, మొగిలి, రాకేష్, శివ, కిరణ్, అరవింద్, బాలు ఎన్నుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు అందించాలని పిఆర్సి స్లాబ్ విధానాన్ని రద్దుచేసి క్యాడర్ బేసిక్ ఇవ్వాలని మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రస్తుతి సెలవులు ఇవ్వాలని ఈ సమావేశంలో తీర్మానించారు.. ఈ సమావేశంలో చిట్యాల, మహాదేవపూర్, ఆసుపత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు..

## సేఫ్టీ కమిటీ మీటింగ్ ను బహిష్కరించిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ గని పిట్ సేఫ్టీ కమిటీనీ ప్రాతినిధ్య సంఘం, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కు సంబంధించిన నాయకులు సేఫ్టీ కమిటీని బుధవారం బహిష్కరించారు. గనిలో ఉన్నటువంటి అధికారులు కార్మికులకు వ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రమాలకు మరియు కొందరు అధికారులు ఒంటెత్తు పోకడలకు నిరసనగా సేఫ్టీ కమిటీని బహిష్కరిస్తున్నట్లు ఫిట్ సెక్రటరీ చిరుత లక్షీ ్మనారాయణ వెల్లడించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# మాట ఇచ్చాడు.. నెరవేర్చాడు

**-రెండేళ్లుగా పూడుక పోయిన కాలువలు**

**-లక్ష రూపాయల సొంత డబ్బులతో పనులు చేయించిన**

**-జనం మెచ్చిన నేత ముత్యం వెంకన్నగౌడ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ఎన్నికలు రాగానే సాధ్యంకాని అనేక హామిలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామిలను తుంగలో తొక్కుతున్న నేటి సమాజంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 36వ వార్డు నుండి ముత్యం వెంకన్న గౌడ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు గెలిచిన వారం రోజుల్లోనే తన సొంత నిధులతో పనులు చేయించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జనం మెచ్చిన నేతగా ముత్యం వెంకన్నగౌడ్ నిలిచారు.



ఇటీవల మహబూబాబాద్ మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి 36వ వార్డు అభ్యర్థిగా ముత్యం వెంకన్నగౌడ్ బరిలో నిలిచి ప్రచారంలో భాగంగా వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో వార్డులో సైడ్ డ్రైనేజీ, రోడ్డుకు ఇరువైపుల పేరుకపోయిన చెత్తచెదారంతో ప్రజలు ఇబ్బందులు పడడాన్ని చూసి చలించిపోయాడు. తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి నిధులు రాకపోయినా సొంత డబ్బులతో పనులు చేయిస్తానని వార్డు ప్రజలకు మాట ఇచ్చాడు. ఇది నమ్మిన వార్డు ప్రజలు 36వ వార్డులో భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వారికి ఇచ్చిన హామి మేరకు బుధవారం తన సొంత నిధులు రూ.లక్ష రూపాయలతో గత రెండేళ్లుగా సైడ్ డ్రైనేజీలో పేరుకపోయిన చెత్తచెదారాన్ని 30మంది కూలీలతో జెసిబిల సహాయంతో దగ్గరుండి తొలగింపజేశారు.

**గత రెండేళ్ల నుండి వార్డు అభివృద్ధికి నోచుకోలేదు:ముత్యం వెంకన్నగౌడ్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు కనీసం సైడ్ డ్రైనేజీలు కూడా శుభ్రం చేయలేదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయ కులు చెత్తచెదారంతో ప్రజలు రోగాల బారిన పడుతుంటే చోద్యం చూస్తున్నారే తప్పా కనీస మరామత్తు పనులు కూడా చేపట్టకపోవడం బాధాకరం అన్నారు. నేను ఎన్నికల ముందు 36వ వార్డు ప్రజలకు ఇచ్చిన హామి మేరకు వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా అభివృద్ధి చేసి చూపెడుతానని మున్సిపాలిటిలో 36వ వార్డును అభివృద్ధిలో ముందువరుసలో ఉంచుతానని ముత్యం వెంకన్నగౌడ్ తెలిపారు.

## సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గార్ల ప్రభుత్వ పాఠశాలకు ప్రథమ బహుమతి

గార్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



గార్లలో జరిగిన మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌లో గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.వరుణ్ ప్రథమ బహుమతి పొందగా, బి.యశ్వంత్ జెడ్పిహెచ్ఎస్ మద్దివంచ రెండవ బహుమతి, వి.నవ్య జెడ్పిహెచ్ఎస్ గార్ల మూడవ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పిఎస్‌టి గార్ల మండల అధ్యక్షుడు చింతనిప్పు రమేష్ విద్యార్థులను అభినందించారు. మొదటి, ద్వితీయ బహుమతులు పొందిన వారు ఈ నెల 23న జిల్లాస్థాయిలో జరిగే ఎఫ్‌పిఎస్‌టి టాలెంట్ టెస్ట్‌కి అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పెంట్యా, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,డ్రగ్స్ అనేక అనర్థాలకు దారి తీస్తుంది

**-ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి**

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



గంజాయి, డ్రగ్స్ వాడకం అనేక అనర్థాలకు దారి తీస్తుందని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. బుధవారం స్థానిక నలంద డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మోడల్ స్కూల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సీఐ పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఎక్సైజ్ ఎస్సై మౌనిక, కానిస్టేబుళ్లు వెంకటనర్సయ్య, యాదగిరి, రాజు, శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు, నలంద కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యవర్గానికి సన్మానం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోగా బుధవారం జిల్లా డిపిఆర్‌డి కార్యాలయంలో అధ్యక్షులు సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎంఏ ఫిరోజ్‌లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ, అన్ని విభాగాల ఉద్యోగుల న్యాయమైన, వృత్తిపరమైన సమస్యలకు తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌వో పి.రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, దామోదర్, సిబ్బంది రవీందర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ హిత వ్యవసాయాన్ని ప్రొత్సహించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



రైతులు పర్యావరణ హిత వ్యవసాయాన్ని ప్రొత్సహించాలని మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని సీత్లాతండాలో సర్పంచ్ హలావత్ కమిలీ అధ్యక్షతన మహిళా రైతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు రసాయిణ మందుల వాడకాన్ని వ్యవసాయంలో తగ్గించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు జీవ వైవిధ్య ఎరువులు జీవామృతం, బీజామృతం, మల్చింగ్ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరిచే విధంగా వ్యవసాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతిరెడ్డి, ఎఈవో పున్నమి, రైతులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో మట్టి నమూనాలపై అవగాహన

బయ్యారం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో మట్టి నమూనాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. నేల ఆరోగ్య పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రామ పరిధిలోని రైతు పొలాల నుండి 50మట్టి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించేందుకు సూచనలు చేశారు. ప్రతి నమూనా శాస్త్రీయ విధానంలో సేకరించి పరీక్షలకు పంపించేందుకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం

గార్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



గార్ల మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 సంవత్సరంలో పదొవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లుకు రూ.30,000/-, ప్రభుత్వ బాలికల హైస్కూల్‌కు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణకు రూ.20వేలు వితరణ చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయం అందించిన వారిలో పూర్వ విద్యార్థులు జిలాని, జితేందర్‌కుమార్, అగర్వాల్, వేణు, అబ్దుల్లా, కెవిఎన్ చారి, ఎం.డి అజ్గర్‌లు ఉన్నారు. సుందర్, వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు చిన్నగూడూరు విద్యార్థుల ఎంపిక

చిన్నగూడూరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:



సీఎం కప్ క్రీడల్లో భాగంగా ఈ నెల 16,17తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన క్రీడల్లో చిన్నగూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పొన్నం సాత్విక్(ఖోఖో), గనగాని షరీఫ్ (ఆటీయా పాటీయా) క్రీడల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జక్కి నాగేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈవో రవికుమార్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రెహమాన్, ఉపాధ్యాయులు సుగుణాకర్, నాగేశ్వరరావు, సతీష్, వెంకట్రామనర్సయ్య, వెంకన్న, విమల, ప్రసాద్, అబ్దుల్లా, షమీనా, శ్రీలత తదితరులు అభినందించారు.

# పట్టణ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..**

**అంబరానంటిన కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు..**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

తొర్రూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



పట్టణ అభివృద్ధి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ సిపిఐపార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలోశ్ భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టపాసులు కాల్చుతూ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ సోమ రజిని ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూకార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా నాని కార్యకర్తలకు హామీ ఇచ్చారునియోజకవర్గం మా కుటుంబం అని ప్రజలు సంతోషంగా ఉండే విధంగా కృషి చేస్తానని అన్నారుతొరూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.. ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.. నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బద్రు నాయక్, బసన బోయిన ఐలమ్మ ముద్దసాని సురేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూరు వార్త

## చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహబూబాబాద్ క్రైమ్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని ప్రగతి నగర్‌లో ఈ నెల 17న కుంట అంజయ్య తనను పెళ్లి చేసుకోవాలని మహిళను కోరగా ఆమె తిరస్కరించడంతో తన వెంట తీసుకపోయిన పెట్రోల్ ఆమెపై పోసి తనపై పోసుకొని నిప్పు అంటించుకోగా గమనించిన స్థానికులు ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న కుంట అంజయ్య మరణించాడు. సదరు మహిళ ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన

బయ్యారం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18.



మండలంలోని రామచంద్రపురం గ్రామంలో బయ్యారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన కార్యక్రమంలో మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్100 తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గార్ల బయ్యారం సీఐ రవీందర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఈవీజింగ్, గంజాయి, ఆన్లైన్ గేమింగ్, సీసీకెమెరాల ప్రాధాన్యత, మహిళలు చిన్నారుల రక్షణ సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం ఇచ్చి సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుభి, సర్పంచ్ గుగులోత్ వనితమంగీలాల్, కళాజాత బృందం సభ్యులు పృథ్వీరాజ్, సతీష్, తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత, వీధి లైట్లపై ప్రత్యేక శ్రద్ధ : సర్పంచ్ పులి వెంకన్న

నెల్లికుదురు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదురులో గ్రామ వీధిలైట్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నెల్లికుదురు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు నెల్లికుదురు సర్పంచ్ పులి వెంకన్న తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామప్రజల, వార్డు సభ్యుల సూచనలు మేరకు గత వారం రోజులుగా గ్రామంలోని ప్రతి వార్డులోని సైడ్‌కాలువలను శుభ్రం చేయిస్తూ, ప్రతి విద్యుత్ స్థంబానికి వీధిలైట్లను ఏర్పాటుచేస్తూ, ముందుకు పోతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు కావల్సిన మౌళిక వసతులైన పారిశుద్ధ్యం, వీదిలైట్లు, మంచినీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, ప్రతి రోజు 20 నుండి 25 మంది సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలిస్తున్నామని, పనులకు సంభందించిన బిల్లులను చెల్లిస్తున్నామన్నారు. ప్రజల సహాయ సహాకారాలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్దిదద్దడమే తమ లక్ష్యమని మరోసారి తెలిపారు.

## సీఎం కప్ పోటీల్లో సత్తా చాటిన ఇనుగుర్తి విద్యార్థులు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



ఇటీవల మహబూబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన 'సీఎం కప్ సెకండ్ ఎడిషన్' జిల్లా స్థాయి క్రీడా ఎంపికల్లో ఇనుగుర్తికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వివిధ క్రీడా విభాగాల్లో సత్తా చాటిన ఈ విద్యార్థులు తమ గ్రామానికి మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఎంపికైన క్రీడాకారుల వివరాలను హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్ తెలియజేస్తూ.. రాష్ట్ర స్థాయి వాలీబాల్ బాలుర విభాగంలో సీహెచ్. వివేక్, సాఫ్ట్ బాల్ బాలుర విభాగంలో జె. అజయ్ కుమార్, జి. రామ్ చరణ్, సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో ఎన్. భార్గవి, బి. నిహారిక, బి సహస్ర లు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను మరియు వారికి శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్ ను ఎంఈఓ జంగారూపారాణి మరియు ఎంపీడీవో పార్థసారథి అభినందించి గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం సంతోషదాయకమని, రాష్ట్ర స్థాయిలో కూడా వీరు విజయం సాధించి జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షి ంచారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 18.



బయ్యారం మండలం కొత్త ఇర్సులాపురం గ్రామపంచాయతీకి చెందిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ ఎనుగుల రాకేష్ తల్లి ఎనుగుల సుగుణమ్మ మంగళవారం అనారోగ్యంతో చనిపోగా భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సింగారపు శ్రీనివాస్ భార్య సింగారపు శైలజ మంగళవారం రాత్రి గుండె పోటుతో మరణించారు. శైలజ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి బాధితుడు శ్రీనివాస్ నీ ఓదార్చి, మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, నందగిరి భద్రయ్య, రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల సుగుణమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన సోసైటీ మాజీ చైర్మన్..

బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 18.

బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ ఏనుగుల రాకేష్ మాతృమూర్తి ఏనుగుల సుగుణమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తిరుమల ప్రభాకర్ రెడ్డి సుగుణమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సుగుణమ్మ మరణం బాధాకరమని అన్నారు. అనంతరం రాకేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని సింగారపు శ్రీనివాస్ భార్య సింగారపు శైలజ మంగళవారం రాత్రి గుండె పోటుతో మరణించారు. శైలజ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి బాధితుడు శ్రీనివాస్ నీ ఓదార్చి, మనో ధైర్యాన్ని కల్పించారు. వేల్పుల శ్రీనివాస్, వార్డు సభ్యులు వీరబోయిన సంపత్ యాదవ్, షేక్ జానీ, మంగీలాల్, రాంచంద్రపురం ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ, రసమల్ల నాగేశ్వరరావు, చెరుకుపల్లి నర్సయ్య, సీపీఎం మండల నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటపతి, ఏగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**ఎదురెదురుగా ఢీ కొట్టిన రెండు బైకులు**



భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :

కమలాపూర్ క్రాస్ రోడ్ దగ్గర రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది వారిలో ఒకరు గణపురం మండలానికి చెందిన రెబ్బ శ్రీకాంత్, నందిగామ నర్సింగాపురం చెందిన గాదే మహేష్ మృతి , విషయం తెలుసుకున్న భూపాలపల్లి పోలీసులు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ముగ్గురు ఎంపిక

**గూడూరు, ఫిబ్రవరి 18,(ప్రభాత వార్త):**

గూడూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండల ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా మండలంలోని 10 ఉన్నత పాఠశాలల నుండి 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన అయోధ్య పురం ఉన్నత పాఠశాల గూడూరు బాలికల ఉన్నత పాఠశాల అరవింద విద్యాలయం లకు చెందిన జి గణేష్, డి శ్రీనిధి, బి అరవింద్ లు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ ను హెచ్ఎంలు సుజాత సత్యనారాయణ లు ప్రారంభించగా విజేతలకు



గూడూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్ములు నాయక్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోరం కన్వీనర్లు మాటేటి శ్రీధర్, ధర్మ, జిల్లా ఫోరం అధ్యక్షుడు దిడ్డి అనిల్ కుమార్ లతో పాటు ఊట్ల రాజేష్, ఉపాధ్యాయులు గుర్రాల వెంకటేశ్వర్లు, నవీన్, స్వప్న, విజయ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ కు తీగలవేణి విద్యార్థులు

**గూడూరు, ఫిబ్రవరి 18,(ప్రభాత వార్త):**

సీఎం కప్ క్రీడలకు మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్ధరు విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడకు ఏడవ తరగతి విద్యార్థిని జాటోతు సౌజన్య, అథ్లెటిక్స్ పోటీలకు 9వ తరగతి విద్యార్థి పూనెం శశికుమార్ లు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం ఎస్ ఎ ఫరూఖ్ తెలిపారు. వీరు ఈనెల 20న నల్లగొండ, హనుమకొండలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు హెచ్ ఎం తెలిపారు.



## బాలికలకు సైకిళ్ళు అందజేత

**గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవావ్తరంగల**



డాక్టర్స్ క్లబ్, వాసవి క్లబ్ ల సహకారంతో గూడూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు బాలికలకు బుధవారం సైకిళ్లు పంపిణీ చేశారు. దూర ప్రాంతం నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులను సైకిళ్ల పంపిణీకి ఎంపిక చేసి ఆయా క్లబ్ ల సహకారంతో బుధవారం స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ చేతుల మీదుగా వారికి సైకిళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, సి ఆర్ పి శోభన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పక్కన 11౩3 కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు..

**శాయంపేట, ఫిబ్రవరి 18,(ప్రభాత వార్త):**



శాయంపేట మండలం మాందారిపేట గ్రామంలో విద్యుత్ లైన్ ఏర్పాటు విషయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాందారిపేట ప్రధాన రహదారి ప్రక్కన పేద ప్రజలు నివసిస్తున్న ఇండ్లపై నుంచి విద్యుత్ శాఖ అధికారులు 11/33 కె.వి కరెంటు లైన్ వేయడానికి చర్యలు చేపట్టారు. దీంతో బుధవారం స్థానిక ప్రజలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో పెద్దమ్మ కుంట చెరువు మార్గం గుండా వెళ్లే పాత విద్యుత్ లైన్ యథాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి పక్కన కొత్త లైన్ వేయడం వల్ల భవిష్యత్తులో రహదారి విస్తరణ జరిగితే తమ ఇండ్లకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అదనంగా, నివాసాలపై నుంచి హైటెన్షన్ లైన్ వెళ్లడం ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సమాచారంతో స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారిని సమాధానపరిచే ప్రయత్నం చేశారు. ప్రజలు తమ అభ్యంతరాలపై నిలదీయడంతో రెండు రోజుల్లో గ్రామస్థులతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం కనుగొనాలని విద్యుత్ అధికారులకు సూచించారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. గ్రామ ప్రజలు పాత లైన్ ఎలా ఉందో అలాగే కొనసాగించాలని, తమ భద్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు. సమస్యపై విద్యుత్ శాఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది.

## 21న ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

**గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీకి సంబంధించి ఈ నెల 21న మండల స్థాయి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసినట్లు ఏపీవో బన్సీలాల్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలో ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు చేపట్టిన వివిధ రకాల పనులపై సామాజిక తనిఖీ ప్రక్రియ ఈనెల 9 నుండి గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని, ఇది ఈనెల 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. గ్రామాల వారీగా పూర్తి అయిన తర్వాత ఈ నెల 21న ఉదయం 10 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా వేదిక (ఓపెన్ ఫోరం) ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ ఏ లు హాజరుకావాలని కోరారు.

## దశదిన కర్మకు ఐదు వేలు ఆర్థిక సహాయం

.శాయంపేట, ఫిబ్రవరి 18, (ప్రభాత వార్త): శాయంపేట గ్రామానికి చెందిన మెరగుత్తి కిరణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం దశదిన కర్మ కార్యక్రమం నిర్వహణ కోసం ఐదు వేలు కిరణ్ భార్య, పిల్లలకు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా కిరణ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సభ్యుడు దైనంపల్లి సుమన్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్' పుస్తకాల పంపిణీ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి

**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 18(ప్రభాతవార్త**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ,బీసీ బాలుర వసతి గృహాలను స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాలు, భోజనం నాణ్యత, ఇతర వసతులపై విద్యార్థులతో ఆయన ముఖాముఖి చర్చించారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ప్రత్యేకంగా 'ఆల్ ఇన్ వన్' స్టడీ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం గ్రంథాలయాన్ని సందర్శించి, పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, బీసీ హాస్టల్ వార్డెన్స్ వీరన్న సంపత్, నాయకులు బొల్లంపల్లి శ్యామ్, సతీష్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.




## పాఠశాలకు రిఫ్రిజిరేటర్ అందజేత



**కేసముద్రం, ఫిబ్రవరి 18,(ప్రభాత వార్త):**

మండలంలోని ఇంటికన్నె హై స్కూల్ 20082009 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆ పాఠశాలకు బుధవారం మినీ రిఫ్రిజిరేటర్ అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదోరకంగా సాయపడాలనే లక్ష ్యంతో తాము విద్యార్థులకు చల్లటి నీరు తాగించడానికి రిఫ్రిజిరేటర్ అందజేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. దీనిని మల్లూరి కుమారస్వామి జ్ఞాపకార్థంగా అందజేసినట్లు తెలిపారు. ఎండాకాలంలో పిల్లలకు దాహం వేస్తే చల్లని నీరు వచ్చే విధంగా ఇది ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ. షరీఫ్, ఎన్ వెంకన్న, శ్రీకాంత్ సిహెచ్ సునీల్, ఏ సంపత్, బి. కుమార్, ఏ. ప్రవీణ్, భూమేష్ పి. ప్రవీణ్, ఎన్, వినోద్, రాజు ఎం. కిషోర్, సిహెచ్ వెంకటేష్, సిహెచ్ కిషన్ పాల్గొన్నారు. వారికి పాఠశాల పిల్లలు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## సహజ వ్యవసాయంపై అవగాహన

**గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



గూడూరు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ సహజ వ్యవసాయం పై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు బుధవారం మండలంలోని భూపతిపేట రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన ఒకరోజు అవగాహన శిబిరంలో రైతులకు, పొదుపు సంఘం మహిళలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా భూమి యొక్క సహజ గుణాన్ని పెంపొందించి రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంను తగ్గించి సహజ ఎరువులు, కాషాయాలు, వంటి వాటిని గ్రామం లోనే తయారు చేసుకొని రైతులు తక్కువ పెట్టుబడితో సాగు చేయడంతో పాటు భూమి ఆరోగ్యానికి మంచి జరిగే అవకాశం లభిస్తుందన్నారు. సేంద్రియ ఎరువు తయారు చేయడానికి మహిళా సంఘం వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ అలేఖ్య, సర్పంచ్ భూక్యా హేమ్లు, ఉప సర్పంచ్ వెంకన్న, ఆవుల అశోక్, ముంజల యాకయ్య, భూక్యా పల్లవి, యశోద, దీపిక, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దుగొండ సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారం మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పొడుగు నరసయ్య (60) గూడూరు మండలంలోని జగన్నాయకుల గూడెం లో ఉన్న తన కూతురి వద్దకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో కంబాలపల్లి కి చెందిన పెద్దమాముల నాగరాజు తన ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వచ్చి ఢీకొట్టగా నరసయ్యకు బలమైన గాయాలు అయ్యాయని వెంటనే అతనిని 108 అంబులెన్సులో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ఆయన మృతి చెందాడని ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపారు. మృతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

రంజాన్ పండుగకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఫిబ్రవరి 19 నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య, పంచాయతీరాజ్ మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాలు మరియు సామూహిక నమాజ్ ప్రదేశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీరు, వీధి దీపాలు, శుభ్రత వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య బృందాలను ఏర్పాటు చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చేయాలని, డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, వీధిలైట్లు పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే తక్షణ పునరుద్ధరణకు మండల స్థాయిలో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలని, అకాలంగా అంతరాయం ఏర్పడితే ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రార్థనా స్థలాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రంజాన్ మాసంలో నమాజ్ చేసుకోవడానికి వీలుగా కార్యాలయ సమయం ముగియడానికి ఒక గంట ముందుగా వెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు అవకాశం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , మైనారిటీ సంక్షేమ అధికారి డా పురందర్, ఆర్డిఓ హరికృష్ణ, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ఫిజికల్ సైన్స్ ఫోరమ్ టాలెంట్ టెస్ట్

## ప్రతిభ చాటిన విద్యార్థులు..

**కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**




కాటారం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరమ్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల మేధస్సుకు పరీక్షగా నిలిచింది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా విజేతలను ప్రకటించారు.ప్రథమ బహుమతి: ఎ. హర్షిత (కాటారం గురుకుల బాలికల కళాశాల, కాటారం),ద్వితీయ బహుమత: ఎస్. సందీప్ (గురుకుల బాలుర కళాశాల, కాటారం)తృతీయ బహుమతి వి. తేజస్విని (జెడ్పి హెచ్ ఎస్ చింతకాని), ఎన్. శిరీష (గురుకుల బాలికల పాఠశాల, దామెరకుంట), జి. జగన్ (గురుకుల బాలుర కళాశాల, కాటారం) సంయుక్తంగా గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారిణి శ్రీదేవి విజేతలకు మెమంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు, మండల ఇంచార్జ్ పద్మజ మరియు వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ సిటి ఫిబ్రవరి18 ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డిప్యూటీ డిఎంహెచ్వోలు,ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు,సిబ్బంది లతో వరంగల్ కలెక్టరేట్ మందిరం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ సిస్టం ద్వారా ఉద్యోగానికి సరైన సమయంలో హాజరై ప్రజలకు అందించవలసిన సేవలపై అవగాహన కల్పించారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు చికిత్సలు విస్తృతమైన సేవలను అందించాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉద్యోగ ధర్మం లో ఎవరు కూడా నిరక్ష ్యం చేయకుండా సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, మాతా శిశు సంరక్షణ, రాష్ట్రీయ బాల సంరక్షణ, కిశోర రక్ష మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని కోరారు.జిల్లాలో ప్రభుత్వ మెడికల్ ఇన్స్టిట్యూట్లో సమస్యలు ఉంటే వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ద్వారా సరిచేసుకోవాలని తెలిపారు.ప్రైవేటు హాస్పిటల్ లో సిజేరియన్ ఆపరేషన్లు,గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇగ్బత్ అహ్మద్,డాక్టర్ సరిత,డాక్టర్ ప్రసన్నలక్ష్మి , డాక్టర్ రవీందర్ , వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ పాఠశాల, నేరడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనలను పరిశీలించి నూతన టెక్నాలజి ఆర్టిఫిషియల్ ఇటలిజెన్స్, డిజిటల్ తరగతుల విద్యా బోధనలు అందించాలని రానున్న పదొవ తరగతి పరీక్షల్లో అన్ని విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాలు సాదించడం కోసం ఉపాద్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. డైట్ మెనూ ప్రకారం అమలు చేయాలని, హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్‌లపై పిల్లలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. భోజనం సిద్దం చేసే సిబ్బంది తగు జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట అధికారులు ఉన్నారు.

# మానుకోటకు వచ్చిన వేం నరేందర్‌రెడ్డి

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్‌లు బుధవారం జిల్లాలోని ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన నేపథ్యంలో మహబూబాబాద్‌కు చేరుకున్న సమయంలో మహబూబాబాద్ 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను, డిసిసి అధ్యక్షులు భూక్య ఉమను సన్మానించారు. కాగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాదించిన చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌కు వారు శుభాకాంక్షలు తెలిపారు. కాగా వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మరో ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో మానుకోటలో వారు కలువడంతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు జ్యోతిరమేష్, వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, పద్మం ప్రవీణ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ శ్రమదానం కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, ఎన్‌ఎస్‌ఎస్ నాలుగవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో ప్రత్యేక శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొని క్యాంపస్ పరిశుభ్రత, పర్యావరణ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థులు కళాశాల భవనం పరిసర ప్రాంతంలో మట్టి తొలగించడం, చెత్తను శుభ్రపరచడం, నేలను సమతలీకరించడం వంటి పనులను సమిష్టిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. సురేష్, డా. సోమశేఖర్, డా. గిరిప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

